జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ ఆదివారం 4 అక్టోబర్ 2026 సంపుటి : 01 సంచిక :261 పేజీలు : 12 వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

# క్వాంటం వ్యాలీగా అమరావతి



- క్యూ-శివ, అమరావతి డిక్లరేషన్..
- పాన్ ఐఐటీ సమ్మిట్ లో కీలక ఘట్టాలను ఆవిష్కరించిన చంద్రబాబు
- డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు
- అమరావతిలో శాశ్వత పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం
- వచ్చే ఫిబ్రవరి నుంచి అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్
- క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో - మిగతా3లో

## ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం



- ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంది
- 23 క్లస్టర్లలో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరప్‌లకు వందేళ్లు పట్టింది
- దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయి
- వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుంది
- ఐటీ శాఖ మంత్రి లోకేశ్



## అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..

- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పులపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

## పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల

# నిర్మాణానికి శ్రీకారం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల ప్రాజెక్టుకు భూమిపూజ
- గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో రేపు ఈ కార్యక్రమం
- గత 28 నెలల్లో ప్రభుత్వం 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది



**అమరావతి**

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (గ్రాహీణ్-+) 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి రేపు (అక్టోబరు 4) భూమిపూజ చేయనున్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 28 నెలల కాలంలో ఇప్పటికే 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది. గతేడాది నవంబరులో 3 లక్షలు, ఈ ఏడాది మార్చిలో 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించిన ప్రభుత్వం, ఇప్పుడు మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. - మిగతా3లో



## అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై పునఃపరిశీలన

- మంత్రి నారాయణకు సీఎం ఆదేశం
- రాజధాని గ్రామాల్లో 2014-19 మధ్య ఇచ్చిన గ్రామకంఠాల మినహాయింపులు పునఃపరిశీలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- నిబంధనల ప్రకారం గ్రామ కంఠాలను నిర్ధారించారా లేదా అనేది పరిశీలించాలని సీఎం ఆదేశాలు జారీ

**అమరావతి**

రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠాల అంశాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి సీఎంతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం 2014-19లో గ్రామకంఠాలుగా గుర్తించి భూసమీకరణ నుంచి ఇచ్చిన మినహాయింపులను పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించారు. నిబంధనల ప్రకారమే గ్రామకంఠాలను నిర్ధారించారా? మినహాయింపులు సక్రమంగా ఇచ్చారా? అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను సీఆర్డీఏ అథారిటీకి సమర్పించాలని సూచించారు. రాజధాని - మిగతా3లో

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



## దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యాగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

# నిరవదిక సమ్మె కు సిద్ధం అవుతున్న వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు










## విధులు బహిష్కరణకు సిద్ధంగా ఉన్నామని ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందజేత

**కూనవరం అక్టోబర్ 3. ప్రజా జ్యోతి** వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్నా కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరు నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఉన్నత అధికారులకు సమ్మెకు సంబంధించిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది పోలవరం జిల్లాలో ఉన్న సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ ( ఎస్ పి )వారికి, డి సి హెచ్ వారికి, అలాగే మెడికల్ సూపరింటెండెంట్ వారికి,లోకల్ పోలీస్ స్టేషన్ వారికి సమ్మె షెడ్యూల్ కు సంబంధించిన వినతి పత్రాలు అందించడం జరిగింది గత నాలుగు నెలలుగా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు 100% గ్రాస్ సాలరీ ఇవ్వాలని, ఇంకా అనేక రకాల న్యాయమైన డిమాండ్లు తో కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం మా సమస్యలను పరిస్కరించక పోవడం వలన తప్పని పరిస్థితిలో నిరవదిక సమ్మె కి వెళ్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ వారు తెలియజేశారు రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరు ఈ సమ్మెలో పాల్గొనడం జరుగుతుంది అని తెలియజేశారు

## చెంచు గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**నంద్యాల :అక్టోబర్ =03 ప్రజాజ్యోతి** ఆత్మకూరు మండల ఎంపిడివో కార్యాలయ ఆవరణం నందు చెంచు గిరిజన ఉద్యానవన రైతులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకొని చెంచులు వ్యవసాయంలో రాణించాలి.ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు గార్ల సహకారంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోంటుందన్నారు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి చెంచు కుటుంబానికి పక్కా గృహాలు అందిస్తాం.ప్రతి గూడెంలో మౌలికవసతుల కల్పించాం. విద్యా వైద్య సదుపాయాలను మెరుగుపరిచాం.చెంచుల అభివృద్ధికోసం దేశంలోనే మొట్టమొదటి సారి ఐటిడిఏ ను ఏర్పాటు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారిది.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు

## ముదునూరి మురళిరాజు ని పరామర్శించిన ఎం పి పి పర్వత రాజబాబు..



**శంఖవరం, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్):**వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు తండ్రి ముదునూరి రామరాజు మృతి చెందడంతో శంఖవరం మాజీ ఎంపీపీ పర్వత రాజబాబు శనివారం ధర్మవరం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా రామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పర్వత రాజబాబు, అనంతరం ఆయన కుమారులు సీతారామరాజు, మురళి రాజు తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేశ్వరి, గాబు గంగాధర్, గాబు కృష్ణ, పర్వత వివేక్, జీలకర్ర లక్ష్మణ్, అల్లు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## భావిశెట్టి వారి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు అక్టోబర్ 3(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారంలో శుక్రవారం జరిగిన భావిశెట్టి రాముడు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఎలుగు బంట్ల సాయిబాబు, ఎలుగుబంట్ల బ్బూరయ్య,రేలంగి వీరాస్వామి, రేలంగి సూరిపండు, రేలంగి సత్యనారాయణ పామర్తి శ్రీను, తోట శ్రీను, ఎలుగుబంట్ల దుర్గ ప్రసాద్, వెత్సా శ్రీను,నార్గని సెంథిల్ కుమార్,నార్గని వీరబాబు,పాక దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో 18వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక ధర్నా

న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట వీఆర్ఏల ఆందోళన




**బనగానపల్లె:అక్టోబర్=03 ప్రజాజ్యోతి బనగానపల్లె:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం 18వ రోజుకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బనగానపల్లె మండల వీఆర్ఏలు స్థానిక ఎంఆర్ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తూ ప్రభుత్వ తీరుపై తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న తరహాలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరికీ ఒకేసారి ఉద్యోగ నియామకాలు కల్పించాలని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, విధి నిర్వహణలో ఉన్న వీఆర్ఏలు మరణించిన కుటుంబాలకు వయోపరిమితి లేకుండా ఉద్యోగాలు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. 18 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, తమ కుటుంబాలకు భరోసా కల్పించాలని వారు కోరుతున్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా తమ ఆందోళనను కొనసాగిస్తామని వీఆర్ఏలు స్పష్టం చేశారు.

# ప్రజల ఆస్తులకు.. ప్రభుత్వ రాజముద్ర



**నంద్యాల శ్రీశైలం:అక్టోబర్ =03 ప్రజాజ్యోతి** ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి వైసీపీ హయంలో తప్పుల తడకగా రీసర్వే... ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మతో కుట్రలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల ఆస్తులు కాజేసేందుకు నాడు వైఎస్ జగన్ కుట్ర ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాం. పారదర్శంగా సర్వే చేయించి, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నాం. రూ.30 కోట్లతో శ్రీ బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథకం నుంచి వెంకటాపురం, బైర్లుటి, కృష్ణాపురం, అమలాపురం, శ్రీపతిరావు పేట, ఇందిరేశ్వరం గ్రామాల్లోని మరో ఐదువేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూపకల్పన. అన్నదాతల సంక్షేమమే ఎన్డీయే ప్రజా ప్రభుత్వ ధ్యేయం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని ఎండిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం. నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా అధిక నిధులతో ఆత్మకూరు మండలాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధి చేసే నాయకులకు ఆసరాగా నిలవండి. వెంకటాపురం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో గౌ.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వాఖ్య.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**కోవెలకుంట్ల:అక్టోబర్=03 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని అమ్మవారి శాల పక్కన ఉన్న మహాత్మా గాంధీ గారి విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకానికి జి రామ్ జి పేరును తొలగించి మహాత్మా గాంధీ ఉపాధి పథకంగా పేరు మార్చి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ వర్షాబావ పరిస్థితుల వల్ల పంటలు లేక కరువు ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు జిల్లాలను ప్రకటించడం పట్ల సంతోషం అయితే వెంటనే రైతులను ఆదుకోవాలని అలాగే వ్యవసాయ పనులు చేసే ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు14రకాల నిత్యవసర సరుకులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డె సుబ్బరాయుడు ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములమ్మ, నాయకులు నరసింహుడు,కిరణ్ రఘు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కమిటీ సమావేశం



**నంద్యాల, :అక్టోబర్ =3ప్రజాజ్యోతి.**నంద్యాల పట్టణంలోని అన్న పూర్ణ ఫంక్షన్ హాల్ లో ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు జి. మద్దయ్య యాదవ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 12వ తేదీన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వాలని , నవంబర్ 5వ తేదీ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. మద్దయ్య యాదవ్, ఎం గిరిబాబు సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌలాలి లు మాట్లాడుతూ జిల్లాలోని ఆరులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు వెల్ఫేర్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని, రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిజాముద్దీన్, నరసింహారెడ్డి సుబ్బరాయుడు నాగన్న, ట్రెజరర్ మస్తాన్, ప్రచార కార్యదర్శి సి.హెచ్. రామారావు, సహాయ కార్యదర్శులు రామచంద్రారెడ్డి, రంగస్వామి, చంద్రబాబు, వేణుగోపాల్, ఏపీ బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. హుస్సేన్ భాష జిల్లా సహాయ కార్యదర్శి ఏ. అణు పాల్, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వి. సుబ్రహ్మణ్యం, బి. నర సింహులు , పి రాధిక, జి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయులు, సామాజిక ఉద్యమకారులు కీర్తిశేషులు బట్టు రామచంద్ర రాజు గారి ప్రధమ వర్ధంతి సభను కామ్రేడ్ కొండా రెడ్డి గారి గ్రంథాలయం నందు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు



**కోవెలకుంట్ల:అక్టోబర్=03 ప్రజాజ్యోతి** ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం సుధాకర్, వడ్డే సుబ్బరాయుడు, అప్పపోగుల వెంకటసుబ్బయ్య, ఆర్టీసీ ఉద్యోగి బాలయ్య దండు రామసుబ్బయ్య ,రఘు, రాములమ్మ, కిరణ్ ,లింగన్న, దిబ్బరాజు, శోభ, కృష్ణారెడ్డి మురళి నరసింహుడు, సుబ్బయ్య మరియు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మిట్నాల గ్రామంలో విషాదం.. వైసిపి నాయకులు తిరుపతిరెడ్డి సోదరి మహాలక్ష్మి మృతి...మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాళులు...



**నంద్యాల:అక్టోబర్=03 ప్రజాజ్యోతి** నంద్యాల మండలం మిట్నాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు తిరుపతిరెడ్డి సోదరి మహాలక్ష్మి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మిట్నాల గ్రామానికి చేరుకుని మహాలక్ష్మి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, మహాలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

# పల్లె పండుగలో భాగంగా జి కొట్టాల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** పల్లె పండుగ-- 3.0లో భాగంగా గుంతకల్లు మండలంలోని జి.కొట్టాల గ్రామంలో అభివృద్ధి పనులకు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి శ్రీకారం చుట్టారు. వీబీ--జీ రామ్‌జీ పథకం కింద రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం గుమ్మనూరు నారాయణ స్వామి భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న గుమ్మనూరు నారాయణ స్వామికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండలంలోని గ్రామాలలో మౌలిక వసతులు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ-- 3.0 వీబీ--జీ రామ్‌జీ పథకం ద్వారా జి కొట్టాల గ్రామంలో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి రూ:10 లక్షల కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు నిర్మాణం పూర్తి అయితే గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం లభిస్తుందని తెలిపారు. గతంలో గ్రామాల్లో కనీస అవసరాలకు కూడా నిధులు లేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం గ్రామానికి ఏ అభివృద్ధి పని అవసరమో ప్రజలే నిర్ణయిం చుకునే స్థాయికి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జి.కొట్టాల గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టామని, జి.కొట్టాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో పల్లె పండుగ 2.0 కింద రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, రూ.15 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి ఇప్పటికే పూర్తి చేశామని నారాయణ స్వామి తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో, సచివాలయం కోసం గ్రామస్తులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్లి అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. గతంలో సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సచివాలయ సేవలను గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి సచివాలయాన్ని గ్రామంలోనే ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం లో తాను పాల్గొన్నానని, అవసరమైన ఎలక్ట్రికల్ సామగ్రిని సమకూర్చడంతో పాటు అధికారులు గ్రామం లోనే అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించే లా చర్యలు తీసుకున్నా మని పేర్కొన్నారు. పల్లె పండుగ 3.0 తో మరిన్ని మౌలిక వసతులు పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోకుల్ షెడ్లు, తాగునీటి పైపులైన్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల మౌలిక అవసరాల పరిష్కా రమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చౌప్పెల్ల గ్రామంలో ముగ్గురు వితంతు మహిళలకు స్పౌజ్ పింఛన్లు అందజేసిన కూటమి నాయకులు.



**ఆలమూరు అక్టోబర్ 3(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఇటీవల భర్తలను కోల్పోయిన ముగ్గురు వితంతు మహిళలైన ఏడిద హైమావతి, రంకిరెడ్డి వెంకటలక్ష్మి, గోపి వెంకటలక్ష్మి లకు ఒక్కొక్కరికి నెలకు రూ. 4000 చొప్పున కూటమి నాయకులు వారికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పింఛన్ దారుడు మరణించిన తర్వాత నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారి జీవిత భాగస్వామికి (భార్యకు) ఈ స్పౌజ్ పింఛన్ వర్తింపజేస్తున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఈ పింఛన్లను మంజూరు చేస్తూ వస్తోందని వారు అన్నారు. చొప్పెల్ల గ్రామంలో వివిధ క్యాటగిరీలకు చెందిన 969 లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు 42 లక్షల 72 వేల రూపాయలు పింఛన్లు పంపిణీ జరుగుతుందని, అలాగే చొప్పెల్ల గ్రామంలో వివిధ క్యాటగిరీల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న 233 మంది వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసామని, అర్హులు, అనర్హులు జాబితా ఇంకా రాలేదని, ఆలమూరు మండలంలో కొత్త పింఛన్ల కోసం అత్యధికంగా దరఖాస్తులు చొప్పెల్ల గ్రామం నుంచే వచ్చినట్లు చొప్పెల్ల గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నందికొళ్ల చినబాబు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి, జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, కూటమి నాయకులు దంగేటి పెద సత్యనారాయణ, బళ్ల హరికృష్ణ, వెన్నా భీమశంకరం, నాగిరెడ్డి మహేష్, అన్యం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ వీఆర్ఏల నిరసన 18వ రోజు చెవిలో పువ్వులతో సహాయ నిరాకరణ ఉద్యమం



**ఆలమూరు, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం శనివారం 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఆలమూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో వీఆర్ఏలు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ మాట్లాడుతూ, వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా తమకు కూడా పే స్కేల్ వర్తింపజేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని కోరారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఇప్పటికే 18 రోజులుగా సహాయ నిరాకరణ ఉద్యమం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వం స్పందించి న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వీఆర్ఏలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్, సెక్రటరీ కంతేటి శివరామా రావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరిగ మంగాలక్ష్మి, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మి, షేక్ బషీర్ బీబీతో పాటు పలువురు మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5 నుంచి 8 వరకు ఎఫ్ఏ పరీక్షలు

**1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు..**
**పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు షెడ్యూల్ పాటించాలి**
**మండల విద్యాధికారుల ఆదేశం**





**హొళగుంద, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ -** హొళగుంద మండలంలోని ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (ఎఫ్ఏ) / సెల్ఫ్ అసెస్‌మెంట్ మోడల్ పేపర్--2 పరీక్షలు అక్టోబర్ 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించను న్నారనీ మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి మరియు జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు, కర్నూలు వారి ప్రొసీడింగ్స్ ప్రకారం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు అక్టోబర్ 5న ఉదయం తెలుగు, మధ్యాహ్నం గణితం, 6న ఉదయం ఇంగ్లీష్, మధ్యాహ్నం పర్యావరణ శాస్త్రం, 7న ఉదయం ఓ ఎస్ ఎస్ సి పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అక్టోబర్ 5న తెలుగు, గణితం, 6న హిందీ, జనరల్ సైన్స్/ఫిజికల్ సైన్స్, 7న ఇంగ్లీష్, సోషల్ స్టడీస్, 8న బయోలాజికల్ సైన్స్, ఓ ఎస్ ఎస్ సి --1, ఓ ఎస్ ఎస్ సి--2 పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. సబ్జెక్టుల వారీగా తరగతుల కేటాయింపులను అధికారిక పరీక్షల షెడ్యూల్ ప్రకారం పాటించాలని అధికారులు సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పరీక్షలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారులు సూచించారు.

## కలలు కనండి.. కష్టపడి లక్ష్యాన్ని సాధించండి: జయన్న

**గుంతకల్లు అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** కలలు కనండి.. ఆ కలలను లక్ష్యాలుగా మార్చుకోండి... లక్ష్యాల కోసం కష్టపడండి... విజయాన్ని సాధించండి అని విద్యార్థులకు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ యర్రగుంట. జయన్న తెలియజేశారు. శనివారం పట్టణంలో కార్మెల్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్లెస్ జోయ్ ఆహ్వానం మేరకు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ యర్రగుంట. జయన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇస్తూ..జీవితంలో విజయం సాధించాలంటే ముందుగా ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి. లక్ష్యం పెట్టుకోవడం మాత్రమే కాదు... ఆ లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం కష్టపడాలి. విద్యార్థి దశ మన జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ. ఈరోజు మనం చదివే ప్రతి పాఠం, నేర్చుకునే ప్రతి నైపుణ్యం, రేపటి మన భవిష్యత్తుకు పునాది అవుతుంది."కలలు కనండి... ఆ కలలను లక్ష్యాలుగా మార్చుకోండి... లక్ష్యాల కోసం కష్టపడండి... విజయాన్ని సాధించండి. మీరు ఇతరులతో పోటీ పడాల్సిన అవసరం లేదు. నిన్నటి మీతో ఈరోజు మీరు పోటీ పడండి. ప్రతిరోజూ ఒక కొత్త విషయం నేర్చు కోండి. చిన్న చిన్న అడుగు లు చివరకు పెద్ద విజయా న్ని అందిస్తాయి. మార్కులు ముఖ్యమే. కానీ మార్కుల తో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మంచి ఆలోచనలు, మంచి ప్రవర్తన, ఆత్మవిశ్వాసం కూడా చాలా అవసరం. మీ జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చినా నిరాశ చెందకండి. వైఫల్యం అనేది ముగింపు కాదు విజయానికి దారి చూపించే ఒక పాఠం. మీ తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోండి. మంచి విద్యార్థులుగా మాత్ర మే కాకుండా, మంచి మనుషులుగా ఎదగండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లో నే ఉంది. మీ కలలకు మీరే బాధ్యత. కష్టపడండి... ముందుకు సాగండి... విజయం సాధించండి కలలు కనండి కష్టపడండి లక్ష్యాన్ని సాధించండి. అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం పాఠశాల సిబ్బంది జయన్న ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల :అక్టోబర్=03 ప్రజాజ్యోతి** నంద్యాల పార్లమెంట్ ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ దళిత కాలనీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గం, పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామ బస్టాండ్ సెంటర్ లో నంద్యాల ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎంపీ నిధులతో గ్రామాల్లో, ముఖ్యంగా దళిత, బడుగు బలహీన వర్గాల కాలనీలలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్మాణాలకు నిధుల కొరత లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి టీడీపీ సీనియర్ నాయకులు కాటం. వెంకటరామిరెడ్డి, రాఘవరెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు కుమ్మరి. నాగరాజు, సుబ్బారావు, బాలనారాయణ, నాగేశ్వరావు, చిన్న సుంకన్న, రాముడు, మాజీ మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్. కాకరవాడ. చిన్న వెంకటస్వామి, కట్టుబడి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరు పట్టణంలోని 26వ వార్డుటీడీపీ ఇంచార్జ్ బంధపు శాంతరాజు మరియు బ్రదర్స్ పర్యవేక్షణలో, అమీలియా హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక మారుతి నగర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్లు అవసరమైన అర్హులైన వారికి అమీలియా హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని క్యాంపు ఇంచార్జ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్, బొల్లవరం వెంకటేశ్వర్లు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రైతులకు పశుసంవర్ధక శాఖ సూచన



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):** రైతులు తమ పశువులకు బీమా చేయించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని వెటర్నరీ లీవ్ స్టాక్ ఆఫీసర్ కె మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి పశువుల ఆసుపత్రిలో పశు బీమా నమోదు చేసుకునే సదుపాయం ఉందన్నారు. రైతులు చెల్లించాల్సిన ప్రీమియంలో ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, పిడుగుపాటు, వరదల్లో కొట్టుకుపోవడం, ప్రమాదాలు, ఇతర అనుకోని కారణాలతో పశువులు మృతి చెందిన సందర్భంలో బీమా నిబంధనల ప్రకారం పరిహారం అందుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సెప్టెంబర్ 5వ తేదీలోగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పశువులకు గడ్డి కటింగ్ చేసుకునేందుకు అవసరమైన చాఫ్ కట్టర్లు కూడా ప్రభుత్వం సబ్సిడీపై అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమ సమీప పశువుల ఆసుపత్రిలోని సిబ్బందిని సంప్రదించి అర్హత, సబ్సిడీ తదితర వివరాలను తెలుసుకోవాలని కోరారు.

## తల్లికి వందనం పథకం బకాయిలను వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయాలని

పిడి ఎస్ యు --విజృంభణ డిమాండ్



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. ఆది మాట్లాడుతూ, సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులకు పథకం అందలేదని, రూ.800 కోట్ల నిధులు విడుదల చేసి బకాయిలు చెల్లించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్ల కొరతను పరిష్కరించి, ట్రంకు పెట్టెలు, బెడ్‌షీట్లు, కాస్మోటిక్ ఛార్జీలు అందించాలని, నాణ్యమైన భోజనం కల్పించి మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం – విజృంభణ డివిజన్ నాయకులు అంజి, అజయ్, శివాఆది, శశిధర్, దీపక్ నాయక్, జస్వంత్ రాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఆలమూరు శ్రీ జనార్ధన స్వామివారి దర్శనంతో పులకించిన భక్తజనం.



**ఆలమూరు అక్టోబర్ 3(ప్రజాజ్యోతి):**నవ జనార్ధన ఆలయాల్లో నాలుగవ క్షేత్రమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామివారి ఆలయం శనివారం నాడు భక్తజన సందోహంతో కిటకిటలాడింది. దూర ప్రాంతాల నుంచి సైతం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. వివిధ పుష్ప మాలికలతో అలంకృతమైన స్వామివారి దివ్య రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. జయ జయ జనార్ధన పాహి...పాహి.... రక్ష... రక్ష అంటూ భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు, స్వామివారి సేవకులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ జరిపారు.

## 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన గుమ్మిలేరు గ్రామ మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు.



**ఆలమూరు అక్టోబర్ 3(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలంలో శీతాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో వృద్ధులకు, నిరుపేదలకు అండగా నిలవడమే ధ్యేయంగా మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు శనివారం 50 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుణ్ణం రాంబాబు మాట్లాడుతూ... రానున్న చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, వయోవృద్ధులు చలి తీవ్రతకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు తనవంతు సాయం అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.దుప్పట్లు అందుకున్న వృద్ధులు తమకు ఈ కష్టసమయంలో తోడ్పాటు అందించిన మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యార్లగడ్డ రమేష్ చౌదరి, బీర అబ్బు, గంటా అర్జున్ రావు, నెల్లి సత్యనారాయణ, పలువురు గుమ్మిలేరు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టి శాఖ గ్రంథాలయ సందర్శన



**మెలియాపుట్టి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి):** మెలియాపుట్టి శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ పిరుకట్ల విటల్ గారు శుక్రవారం సందర్శించారు. గ్రంథాలయంలోని పుస్తకాలు, పాఠకులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకుల అవసరాల మేరకు ఆన్ డిమాండ్ పుస్తకాలను కూడా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది అనురాధ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కేవీకే బనవాసిలో మల్టీలేయర్ విత్తన శుద్ధిపై శిక్షణ..




**ఎమ్మిగనూరు, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):**కేవీకే బనవాసిలో ఐసీఆర్ --ఐర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బయోపాలిమర్ ఆధారిత మల్టీలేయర్ విత్తన శుద్ధి సాంకేతికతపై రైతులకు హ్యాండ్స్-ఆన్ శిక్షణ నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ఆది ప్రసాద్, డాక్టర్ ఎం. సురేష్, డాక్టర్ పూర్ణచంద్రిక విత్తన శుద్ధి విధానం, ప్రయోజనాలను వివరించారు. ఈ సాంకేతికతతో విత్తన మొలక, మొక్కల పెరుగుదల, ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కుసుమ, ఆముదం, వేరుశెనగ పంటల్లో విత్తన శుద్ధిని రైతులకు ప్రదర్శించారు. కేవీకే సమన్వయకర్త డాక్టర్ కె. రఘువేంద్ర చౌదరి రబీలో రైతులు నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శివశంకర్, కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనతో పాటు ముందస్తు గుర్తింపే కీలకం

**పింక్ మారథాన్ ద్వారా ఆరోగ్య చైతన్యానికి పిలుపునిచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిలు.**




**నంద్యాల:అక్టోబర్ =03దప్రజాజ్వోతి** రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చైతన్యం తీసుకురావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు శనివారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నుంచి టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించిన పింక్ మారథాన్ ర్యాలీని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, కలెక్టర్ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని, మహిళల్లో కనిపించే ముఖ్యమైన క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ఒకటని, దీనిపై ప్రతి మహిళకు అవగాహన ఉండటం అత్యంత అవసరమన్నారు. కుటుంబ బాధ్యతలు, ఇంటి పనుల్లో నిమగ్నమైె చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. రొమ్ము భాగంలో గడ్డలు, అసాధారణ నొప్పి, చర్మంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి గడ్డ క్యాన్సర్‌ను సూచించదని, అనవసర భయాలకు లోనుకాకుండా వైద్యుల సలహా తీసుకుని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మహిళలు క్రమం తప్పకుండా స్వీయ పరిశీలన చేసుకోవడంతో పాటు, వైద్యుల సూచన మేరకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ కోరారు. భయం, బిడియంతో ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా కుటుంబ సభ్యులతో చర్చించి, అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధిని ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంలో భాగంగా మామోగ్రఫీ, సోనోమామోగ్రఫీ వంటి పరీక్షలకు రాయితీలు అందుబాటులో ఉన్నాయని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పింక్ మారథాన్‌లో మహిళా, పురుష వైద్యులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పింక్ క్యాప్‌లు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై పోరాటానికి తమ సంఘీభావాన్ని చాటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణ, సామాజిక బాధ్యత, ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. పింక్ మారథాన్‌ను నిర్వహించిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా హాజరైన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొండరెడ్ల గిరిజనుల కోసం సాహసోపేత వైద్య శిబిరం

**76 మందికి వైద్య పరీక్షలు.. 3 మలేరియా కేసులు గుర్తింపు ఉచితంగా మందుల పంపిణీ**



**కూనవరం అక్టోబర్ 3. ప్రజా జ్యోతి కూనవరం:** మండలంలోని కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్త కార్మానకొండ, పాత కార్మానకొండ, గబ్బిలాలగొంది వంటి క్లిష్టమైన కొండ ప్రాంత గ్రామాలకు వైద్య సిబ్బంది సాహసోపేతంగా కాలినడకన చేరుకుని కొండరెడ్ల గిరిజనులకు అత్యవసర వైద్య శిబిరం నిర్వహించారు.కూటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 76 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న 11 మందికి పరీక్షలు నిర్వహించగా 3 మలేరియా కేసులు నిర్ధారణ అయ్యాయి. వారికి అవసరమైన చికిత్స అందించారు.అదేవిధంగా గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో సమీప వైద్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు పొందాలని గ్రామస్థులకు సూచించారు.అధిక మద్యపానం వల్ల కలిగే మానసిక, శారీరక అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి, మద్యపానానికి దూరంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు.ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓఎన్‌జీసీ నిధులతో పెనికేరు లో బీసీ కమ్యూనిటీ హాల్‌కు నేడు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు అక్టోబర్ 3(ప్రజాజ్యోతి):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఓఎన్‌జీసీ సంస్థ రూ.15 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు స్థానిక కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఈరోజు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో శంకుస్థాపన జరగనున్న ప్రాంగణాన్ని శనివారం ఆలమూరు మండల అభివృద్ధి అధికారి (ఎండీఓ) ఏ రాజు పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే గ్రామంలోని బీసీ వర్గాల ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలగనుంది. అలాగే ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సులువాయిలో తాగునీటి సమస్యకు పరిష్కారం



**సొంత ఖర్చులతో రూ.1.30 లక్షలతో కొత్త మోటార్ ఏర్పాటు**

**తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కొత్త మోటార్ ఏర్పాటుచేసిన టీడీపీ సీనియర్ నాయకుడు భీమ లింగప్ప చౌదరి**

**హొళగుంద, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద మండలం సులువాయి గ్రామంలో తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఇబ్బందులకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకుడు భీమలింగప్ప చౌదరి చొరవ తీసుకున్నారు.గ్రామంలో తాగునీటి సరఫరాకు అవసరమైన కొత్త మోటార్ పంపును రూ.1.30 లక్షల సొంత నిధులతో కొనుగోలు చేసి సమకూర్చారు. అనంతరం మోటార్‌ను ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు.గ్రామ ప్రజల తాగునీటి సమస్యపై వెంటనే స్పందించి, సొంత ఖర్చులతో మోటార్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన భీమలింగప్ప చౌదరిని గ్రామస్థులు అభినందించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వాటర్‌మ్యాన్‌తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాతిమా పాఠశాలలో వన్యప్రాణుల అవగాహన కార్యక్రమం




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి)** వన్యప్రాణుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా బద్వేల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఫాతిమా పాఠశాలలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయీమ్ అలీ మాట్లాడుతూ వన్యప్రాణుల ప్రాముఖ్యత, జీవవైవిధ్య పరిరక్షణ, అడవులు మరియు వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వన్యప్రాణులకు సంబంధించిన సమస్యలు లేదా సంఘటనలను అట వీశాఖకు తెలియజేయడానికి టోల్‌ఫ్రీ నంబర్ 1800-425-5909ను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులు వన్యప్రాణుల సంరక్షణకు అంబాసిడర్లుగా వ్యవ హరించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమనాథ్ స్వాభిమాన్ యాత్రకు శ్రీకారం

**ఆర్.ఎస్. రంగాపురం నుంచి 56 మంది భక్తులతో యాత్ర ప్రారంభం**




**బేతంచెర్ల:అక్టోబర్ 3(ప్రజా జ్యోతి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సోమనాథ్ స్వాభిమాన్ యాత్రకు బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో వెలిసిన శ్రీ మద్దులేటి నరసింహ స్వామివారి దేవస్థానం నుంచి శ్రీకారం చుట్టారు.దేవస్థానం నుంచి 56 మంది భక్తులతో కూడిన యాత్రికుల బృందం బయలుదేరగా, బస్సును దేవదాయ శాఖ ఉపకమిషనర్ ఎం. రామాంజనేయులు, ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్లనాగయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, యాత్ర విజయవంతంగా సాగాలని ప్రార్థించారు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాత్ర ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, ధార్మిక భావనలను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.యాత్రలో పాల్గొంటున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ బకాయిలు విడుదల చేయాలని గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల వినతి.



**ఆలమూరు అక్టోబర్ 3(ప్రజాజ్యోతి):** గ్రంథాలయ సంస్థలోని రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు విడుదల చేయాలని మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్స్ సంఘం మాజీ ప్రచార కార్యదర్శి జి. వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, పెన్షనర్లకు గతంలో వార్షిక గ్రాంటు రూ. 140 కోట్లు ప్రభుత్వం విడుదల చేసేదన్నారు. ప్రస్తుతం రూ. 40 కోట్లు మాత్రమే ఇవ్వడంతో ఉద్యోగుల జీతాలు, పెన్షన్ సొమ్ములు రెండు, మూడు నెలలుగా బకాయిలు ఉన్నట్టు తెలిపారు. ప్రధానంగా వయోభారంతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అందక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.సకాలంలో పెన్షన్ సొమ్ములు విడుదల చేసి ఆదుకోవాలని వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

## పేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత



**సరుబుజ్జిలి అక్టోబర్ 3 ప్రజాజ్యోతి** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన వైద్య సహాయం అందించడంలో ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. శనివారం ఎమ్మెల్యే రవికుమార్ సతీమణి పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల మండలంలో పలువురు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకుని, ప్రభుత్వం అందించిన సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ నిరంతరం శ్రమిస్తూ ఎంతోమంది అనారోగ్య బారిన పడిన కుటుంబాలకు కుటుంబ యజమాని మరణించి రోడ్డును పట్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం తీసుకువచ్చి ఆదుకోవడం అభినందనీయమన్నారు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందే సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించడం ద్వారా ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్ సేవలను బాధిత కుటుంబాలు అభినందించాయి. కార్యక్రమంలో టిడిపి నాయకులు తాడేల రాజారావు అంబల రాంబాబు లావేటి పూర్ణారావు దవల సింహాచలం ఇల్లాకుల ప్రభాకర్ కె రవికుమార్ బి శ్రీనివాసరావు జి శ్రీను తిరుమలరావు పాల్గొన్నారు

## బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

### స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

### జిల్లా ఇన్‌చార్జి రేలంగి శ్రీదేవి, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి




**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబరు 3:** పాలకొల్లు పట్టణ బీజేపీ కార్యవర్గ సమావేశం పాలకొల్లులోని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రావూరి సుధ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి రేలంగి శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తలే కీలకమన్నారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు వివరించాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని చేపడుతున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలను పాలకొల్లు పట్టణంలో విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై చర్చించారు. పట్టణంలోని వివిధ వార్డులు, బూత్‌లలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజా సమస్యలపై స్పందించడం, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి పాలకొల్లు పట్టణంలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత విస్తరించాలని నాయకులు సూచించారు. బీజేపీ నాయకులు తోట గంగరాజు, ఉన్నమట్ల కబర్ది,రావూరి సుధ, యర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, వేరుకొండ దుర్గాప్రసాద్, నాళం బాబీ, మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు తదితర నాయకులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# నందలూరులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిలుపుదలపై హర్షం ఏ డి ఆర్ యం





### బి.ఎస్. శివప్రసాద్‌ను సన్మానించిన జనసేన నాయకులు కొట్టే శ్రీహరి

**నందలూరు అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** నందలూరు రైల్వే స్టేషన్‌లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిలుపుదలను (స్టాపింగ్) పునరుద్ధరించడం పట్ల జనసేన పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం నందలూరుకు విచ్చేసిన గుంతకల్లు డివిజన్ అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (ఏ డి ఆర్ యం) బి.ఎస్. శివప్రసాద్ ని జనసేన పార్టీ నందలూరు మండల నాయకులు కొట్టే శ్రీహరి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి ఏ డి ఆర్ యం కి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న ముఖ్యాంశాలు:రైళ్ల నిలుపుదల (స్టాపింగ్స్) పునరుద్ధరణ: కోవిడ్-19 సమయంలో తొలగించిన చెన్నై-ముంబాయి ఎక్స్‌ప్రెస్‌తో పాటు ఇతర అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలను నందలూరులో తక్షణమే పునరుద్ధరించాలి. వ్యాపార నిమిత్తం, ఉద్యోగాలు, గల్ఫ్ దేశాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.రైళ్లకు నీటి వసతి (వాటరింగ్) పునరుద్ధరణ: బాహుదా నది సామీప్యత వల్ల నందలూరులో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని, బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న రైళ్ల వాటరింగ్ సదుపాయాన్ని తిరిగి ప్రారంభించి నందలూరుకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.రైల్వే ఏ డి ఆర్ యంస్పందన:జనసేన నాయకులు అందజేసిన వినతిపత్రంపై ఏ డి ఆర్ యం బి.ఎస్. శివప్రసాద్ సానుకూలంగా స్పందించారు. నందలూరులో ఇతర రైళ్ల నిలుపుదల విషయమై కమర్షియల్ టీమ్‌తో మాట్లాడి, రైళ్లు ఆగడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉల్లి ఉపేంద్ర, రత్నం, నాగ ప్రసాద్, తోట సుబ్బయ్య,రవి, డాలా, పలువురు జనసైనికులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఐఎల్ హెల్త్‌కేర్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

### మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పరిశ్రమల్లో కార్మిక భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లి అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం శ్రీసిటీలోని టిఐఎల్ హెల్త్‌కేర్ పరిశ్రమలో శనివారం ఉదయం బాయిలర్ పేలి జరిగిన ఘోర ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, గాయపడిన కార్మికులకు పూర్తి స్థాయి వైద్యం అందించి వారు పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు ప్రాథమిక సమాచారం వెలువడిందని, మృతుల సంఖ్యపై అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి ఘోర ప్రమాదాలు పునరావృతమవుతాయని సాంబశివ హెచ్చరించారు కార్మికుల ప్రాణాలు లాభాల కంటే విలువైనవని, భద్రతా నిబంధనలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలని ఆయన అన్నారు.ప్రమాదానికి అసలు కారణాలు ఏమిటి? బాయిలర్ నిర్వహణ ఎలా జరిగింది? నిర్ణీత కాలానికి తనిఖీలు నిర్వహించారా? భద్రతా ప్రమాణాలు పాటించారా? అత్యవసర పరిస్థితుల్లో కార్మికులను రక్షించేందుకు అవసరమైన భద్రతా పరికరాలు, శిక్షణ, ఎమర్జెన్సీ ప్రోటోకాల్‌లు ఉన్నాయా? అనే అంశాలపై నిపుణులతో సమగ్ర సాంకేతిక విచారణ జరపాలని ఆయన కోరారు.కేవలం ప్రమాదం జరిగిన తర్వాత పరామర్శలు, హామీలతో సరిపెట్టకుండా బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం, భద్రతా ప్రమాణాల ఉల్లంఘన లేదా ఇతర కారణాలు విచారణలో తేలితే సంబంధిత యాజమాన్యం, అధికారులు లేదా బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలన్నింటిలో భద్రతా ఆడిట్ నిర్వహించాలి.రాష్ట్రంలోని పారిశ్రామిక వాడలు, రసాయనిక పరిశ్రమలు, ఫార్మా పరిశ్రమలు, బాయిలర్‌లు మరియు ఇతర ప్రమాదకర యంత్రాంగం ఉన్న పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు, సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాలని సాంబశివ డిమాండ్ చేశారు.ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేసే ప్రతి కార్మికుడికి భద్రతా శిక్షణ, వ్యక్తిగత రక్షణ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో బయటపడే మార్గాలు, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.బాయిలర్‌లు, ప్రెజర్ వెసల్స్, కెమికల్ యూనిట్లు వంటి ప్రమాదకర పరికరాలను నిపుణులతో క్రమం తప్పకుండా తనిఖీ చేయించి, లోపాలు ఉన్న పరిశ్రమల్లో ఉత్పత్తిని నిలిపివేసి భద్రతా ప్రమాణాలు పూర్తిగా సరిచేసిన తర్వాతే కార్యకలాపాలకు అనుమతి ఇవ్వాలని అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలు ఒక్కసారిగా జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని సాంబశివ అన్నారు. అందువల్ల మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం, కుటుంబంలోని ఒకరికి అర్హత మేరకు ఉద్యోగం, పిల్లల విద్యకు ప్రభుత్వ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారు పూర్తిగా కోలుకునే వరకు చికిత్స, మందులు, అవసరమైన పునరావాస




ఖర్చులను ప్రభుత్వం భరించాలని కోరారు.ప్రమాదంలో గాయపడిన, మృతి చెందిన కార్మికుల ఉద్యోగ పరిస్థితి, వేతనాలు, కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ స్థితి తదితరాలను పరిశీలించి వారికి చట్టపరంగా రావాల్సిన ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ, బీమా మరియు ఇతర కార్మిక హక్కులను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల భద్రత విషయంలో రాజీ పడకుండా, పరిశ్రమల యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన పర్యవేక్షణ కొనసాగించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోంది. భవిష్యత్తులో ఇటువంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర పారిశ్రామిక భద్రతా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సాంబశివ కోరారు.

# మోసం చేయడానికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు. పాలకొల్లు అసెంబ్లీ వైసీపీ కన్వీనర్ గుడాల గోపి.

**పోడూరు ప్రజాజ్యోతి అక్టోబర్ 3.** బీసీలకు పెంచిన రిజర్వేషన్లు అమలు జరగవని తెలిసి రిజర్వేషన్ ల పేరుతో బిసి లను మోసం చేయడానికి చూశారని మాసం చేయడానికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ కన్వీనర్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పోడూరు మండలం కొమ్ము చిక్కాల లో గుంటూరి పెద్దిరాజు గోశాల ఆవరణలో శుక్రవారం జరిగిన వైసీపీ సమావేశంలో పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోడూరు మండలం లోని ఎనిమిది గ్రామాల వైసీపీ నాయకులకు ఐడెంటిటీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందజేశారని ఈ ప్రభుత్వము ఇచ్చిన హామీలు అమలు పరిచటంలేదని అన్నారు జగన్మోహన్ రెడ్డి కులం మతం ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా అర్హులైన అందరికీ లబ్ధి చేకూర్చడం జరిగిందని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చెయ్యలేని స్థితిలో ఉందన్నారు. రాష్ట్ర వైసీపీ పార్లమెంటరీ కార్యదర్శి గుంటూరు పెద్దిరాజు మాట్లాడుతూ కార్యకర్తలకు ఆదుకోవడానికి తగిన గుర్తింపుని ఇవ్వడానికి జగన్మోహన్ రెడ్డి ఐడెంటిటీ కార్డులు అందజేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతి గ్రామంలోని ఎంపీటీసీ సర్పంచ్ లకు వైసీపీ నుండి పోటీకి నిలవాలని కార్యకర్తలు నాయకులు సమైక్యంగా స్థానిక సంస్థల్లో విజయానికి కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి లబ్ది పొందిన చంద్రబాబు స్థానిక ఎన్నికలలోనూ అదే విధముగా లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా హామీలు అమలుపర్చటం లేదన్నారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వలేదని ఇంటి స్థలాలు ఇవ్వలేదని ఆడబిడ్డలకు ఇస్తానన్న 15 వందలు ఇవ్వటం లేదని నిరుద్యోగ భృతి ఇవ్వటం లేదని



అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోగా కొత్త పింఛన్లు ఇచ్చేలా లేరని ప్రజలను మభ్య పెట్టడానికి ఇస్తానంటున్నారని ఎప్పుడు ఇస్తారో చెప్పాలేని పరిస్థితిలో అప్రభుత్వం ఉన్నదన్నారు.జగన్ ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలు పరిచారన్నారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు కష్టపడి అంకితభావంతో పనిచేస్తే పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. వైసిపి సీనియర్ నాయకులు పెదపాటి పెద్దిరాజు మాట్లాడుతూ కార్యకర్తలు ఉత్సాహంతో ధైర్యంగా ముందుకు వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించడానికి చూడాలన్నారు. వైసీపీ మండల అధ్యక్షులు కొఠ్రపాటి వీరాస్వామి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ తరఫున ఎవరైతే విజయం సాధించడానికి అవకాశం ఉంటుంది వారిని ఎంపిక చేసి పోటీ లో నిలిచేలా చూడాలన్నారు. గుర్తింపు కార్డులు రాని వైసీపీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు కు తెలపాలని వారికీ గుర్తింపు కార్డులు వచ్చేలా చూస్తామన్నారు వైసిపి నాయకులు పెదపాటి పెద్దిరాజు గుబ్బల సత్యనారాయణ వడ్లపాటి సురేష్ జమ్ము మృత్యుంజయుడు పి సూర్యనారాయణ రాజు (సూరిబాబు ) మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బిసి సెల్ అధ్యక్షులు హరికృష్ణ జమ్ము మృత్యుంజయుడు కొండేటి రవి పేద్ర భక్తాంజనేయులు బళ్ల వెంకటచలం ఆయా గ్రామాల వైసీపీ గ్రామ కమిటీల నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రతి నిర్వసితుడికి న్యాయం జరిగే వరకు సీపీఎం పోరాటం









## మోటార్ సైకిల్ యాత్రలో కేంద్ర కమిటీ సభ్యులు లోకనాధం..

**కూనవరం :- అక్టోబర్ 3. ప్రజా జ్యోతి** మా మట్టి మా నీరు మా హక్కు అనే నినాదం తో అక్టోబర్ 1 న ప్రారంభమైన మోటార్ సైకిల్ యాత్ర మండలంలో ముల్లూరు గ్రామంలో 3 వ రోజు మొదలయ్యింది.. ఈ యాత్రకు ప్రతి గ్రామంలో పూల మాలలతో, పుష్ప గుచ్చాలతో,హారతులతో ఘన స్వాగతం పలికారు. పెద్దార్కూర్ గ్రామంలోని పాయం సీతమ్మ,పల్లూరు గ్రామంలోని ఆవుల నాగమయ్య అమర వీరుల స్థూపాలకు అంజలి ఘటిస్తూ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా రేపాక గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు లోక నాధం మాట్లాడుతూ ప్రతి ఒక్క నిర్వసితుడికి న్యాయంం జరిగే వరకు సీపీఎం పార్టీ పోరాడుతుందని స్పష్టం చేసారు.పోలవరం నిర్వసిత గ్రామాలు నష్టపోయే రైతులకు, నిర్వసితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాయని అన్నారు.గ్రామాలు తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులకు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్టానికి 'జీవ నాడి 'ప్రాజెక్టు అని చెప్తూ సర్వం త్యాగం చేస్తున్న నిర్వసితులకు మాత్రం అన్యాయం చేస్తున్నాయని అన్నారు. గతంలో యాటపాక నుండి విజయవాడ వరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పాదయాత్ర చేసారని దాని ఫలితంగానే 10 గ్రామాలను ప్రయారటి గ్రామాల్లో కలిపి ప్యాకేజీ ఇచ్చారని గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 2 ఏళ్ళు దాటిందని కాని జీ. ఓ. నెంబర్ 3కి ప్రత్యామ్నాయంగా చట్టాన్ని తీసుకోస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటికి గిరిజనలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని అన్నారు. విలీన మండలాల్లో రోడ్లు దుర్భరంగా ఉన్నాయని పేర్కొన్నారు పోలవరం పేరుతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి కరువైందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలను తరలించే వరకు ఈ ప్రాంత వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, లోతా రామారావు, పల్లపు వెంకట్,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, నాగమణి, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, తదితరులు భారీ ఎత్తున యాత్రలో పాల్గొన్నారు..

# కూటమి వైఫల్యాలను ఎండగట్టండి... ప్రజా క్షేత్రంలో నిలదీయండి!









**నిరుద్యోగులు, మహిళలకు తీరని ద్రోహం జరిగింది**

**గన్నవరంలో భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ సన్నాహక సమావేశం**

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గాలి వీచాలి**

**శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పిలుపు**

**మాజీ ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం**

**ఎటపాక, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):**ఎన్నికల వేళ ప్రజలకు ఆచరణ సాధ్యంకాని 'సూపర్ సిక్స్' హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, గద్దెనెక్కాక వాటిని తుంగలో తొక్కి ప్రజలను దగా చేసిందని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో ఆకుల దయాకర్ నివాస ప్రాంగణంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు (పెద్దోడు) అధ్యక్షతన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత స్థాయి మరియు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. తొలుత దివంగత ముఖ్యమంత్రి, పేదల పెన్నిధి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. యువతకు నెలకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం వంటి ప్రధాన పథకాలను అటకెక్కించి దారుణంగా మోసం చేశారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు గుణపాఠం చెప్పే సరైన సమయమని, ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో విశేష సేవలందించిన మండల పరిధిలోని మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులను పార్టీ ముఖ్య నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, మండల సోషల్ మీడియా కన్వీనర్ గొంగడి వెంకటరామిరెడ్డి (మాజీ ఎంపీటీసీ), మాజీ ఎంపీపీ కాకా కామేశ్వరి, మాజీ జడ్పీటీసీ ఉబ్బు సుస్మిత, యువజన విభాగం మండల అధ్యక్షుడు తోట శశికుమార్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గుడిమళ్ల నాగలక్ష్మి, మాజీ ఎంపీటీసీ అంజలి, మండల కార్యదర్శి ముక్కు కల్పన, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చిచ్చుడి రామారావు, రైతు విభాగం అధ్యక్షుడు ధారా రమేష్, గన్నవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు వీర ప్రకాష్, ఎస్ఎంసి చైర్మన్ మోట వంశీ, ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడు కురినాల విజయ్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మైసాకి రాకేష్, సీనియర్ నాయకులు కుచ్చాలపాటి వెంకటేశ్వర్లు, అన్నెం జయచంద్రారెడ్డి సారెడ్డి శ్రీనివాసరెడ్డి, చింతూరు మండల పార్టీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, చింతూరు మాజీ జడ్పీటీసీ చిచ్చుడి మురళి, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్నదొరతో పాటు మండలంలోని పలు గ్రామాల నాయకులు, మహిళలు, యువజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



**బుట్టాయగూడెం అక్టోబర్ 03(ప్రజాజ్యోతి):-** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి ప్రతీ ఒక్క నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని పోలవరం నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు.శనివారం మండలంలోని బూసరాజుపల్లిలోని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై అత్యవసర సన్నాహక సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు వివరించారు.పార్టీ బలోపేతం కోసం నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామస్థాయిలో పార్టీ కేడర్‌ను మరింత క్రియాశీలకం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు మంగిన వెంకటరమణ,పారేపల్లి రామారావు,శీలం వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ పొట్టా రామారావు,జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుల అరుణ,అధికార ప్రతినిధి జారం చాందిని,బి.రెడ్డియ్య, నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు యల్లపు సురేష్, పారెపల్లి పవన్,తెలుగురైతు గంటా సతీష్, గుబ్బ రాంబాబు, ఆరేటి పండు, ఏకుల గడ్డియ్య, ఎంపీటీసీ కాగితలా గణపతి,పివివి సత్యనారాయణ,జిసిసి డైరెక్టర్ మడకం కన్నపరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా జనసేన ఆత్మీయ సమావేశం.

ఐక్యంగా పనిచేసి స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 03:** జగ్గంపేట నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా గోకవరం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడంతో పాటు పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్నవారిని గుర్తించి, వారిని ఎన్నికలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల నాయకులు తెలిపారు.రిజర్వేషన్లకు అనుగుణంగా ఆయా స్థానాల్లో పార్టీ తరఫున పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్న నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహించడం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. మండలంలోని జనసేన నాయకులు, కార్యకర్త లందరూ ఐక్యంగా పనిచేసి రాబోయే ఎన్నికలకు సమష్టిగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండలలో ఉన్నా జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు మండలాలకు కరువు మండలాల హోదా

**రైతులకు రూ.220 కోట్ల వరకు బీమా పరిహారం అందే అవకాశం**



**డోన్:అక్టోబర్,3(ప్రజా జ్యోతి)**కరువు పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న డోన్ నియోజకవర్గ రైతులకు ప్రభుత్వం ఊరటనిచ్చింది. నియోజకవర్గంలోని డోన్, బేతంచర్ల, ప్యాపిలి మండలా లను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆయా మండలాల్లో పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారం అందే అవకాశం ఏర్పడింది.కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల రైతులకు సుమారు రూ.220 కోట్ల మేర పంటల బీమా పరిహారం అందే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ సునీత, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఈ విషయంపై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. రైతులకు బీమా పరిహారం త్వరితగతిన అందేలా అవసర మైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు పరిహారం చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుం దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన రైతులకు పంటల బీమా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పామిడి హైస్కూల్‌లో ఘనంగా 'వికసిత్ భారత్' చిత్రలేఖన పోటీలు --- హేమ సుప్రియకు ద్వితీయ బహుమతి





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా పామిడి స్థానిక టి.సి. గవర్నమెంట్ హైస్కూల్‌లో "25 కోట్ల చిన్నారుల కలలు - చిత్రలేఖన వికసిత్ భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు చౌహన్ అంజినాయక్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామిడి ఎమ్మార్వో షర్మిల మేడం హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశాభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలని, ఇలాంటి చిత్రలేఖన పోటీలు వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎం) రామ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ చిత్రలేఖన పోటీల్లో దాదాపు 80 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలలో విద్యార్థిని హేమ సుప్రియ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ద్వితీయ (2 వ) బహుమతిని కైవసం చేసుకుంది. విజేతలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం.కే. కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు సుందరయ్య, మల్లికార్జున చారి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ పూజాలక్ష్మి దేవి, ఓబీసీ ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, నరేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డోన్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కంటి మధు



**బేతంచెర్ల: అక్టోబర్,3(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్రంలో కాపు, బలిజ, తెలగ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీలో డోన్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ కంటి మధును నియమించారు. సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు, ప్రజలను సమన్వయం చేసుకుంటూ కమిటీ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.డోన్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన కంటి మధుకు పలువు రు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# విలీన మండలాల్లో సుమారు 4 లక్షల పైగా జనాభా!..

**1లక్షకు పైగా ఓటర్లు!..చింతూరులో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలి!..**

**విలీనమండలాలప్రజల న్యాయ సౌకర్యం కోసంఅఖిలపక్ష నేతల డిమాండ్!..**

**మొబైల్ కోర్టుతో పాటు సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి!..**

**డిమాండ్ సాధించేవరకు ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తాం!..**





**వరరామచంద్రాపురం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** విలీన మండలాల్లో సుమారు 4 లక్షల జనాభా, 1లక్ష, పైగా ఓటర్లు,వీరందరి కోరిక ఒక్కటే, విలీన మండలాల ప్రజల చిరకాల న్యాయపరమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చింతూరు డివిజన్ కేంద్రంగా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ క్రిమినల్ కోర్టుతో పాటు, మొబైల్, సివిల్ కోర్టులను ఏర్పాటు చేయాలని విలీన మండలాల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిల పక్ష సమావేశం డిమాండ్ చేసింది. శనివారం, చింతూరు డివిజన్ పరిధిలోని ప్రజలు చిన్న,చిన్న, న్యాయపరమైన సమస్యలకోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి రావడంవల్ల సమయం, డబ్బు వృథా ఔతుందని సమావేశంలో పలువురు నాయకులు, న్యాయవాదులు పేర్కొన్నారు. చింతూరులోనే కోర్టులఏర్పాటు జరిగితే విలీన మండలాల ప్రజలకున్యాయ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని తెలిపారు.న్యాయవాది మోసం సంజీవరావు అధ్యక్షత సమావేశం నిర్వహించారు. అడ్వకేట్ ఇళ్ల చిన్నారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, చింతూరులో కోర్టు ఏర్పాటు అంశాన్ని కేవలం తీర్మానాలు, వినతిపత్రాలకే పరిమితం చేయకుండా ప్రజా ఉద్యమంగా మలచాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని రాజకీయపార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, న్యాయ వాదులు, ప్రజలు కలిసికట్టుగా ముందుకువస్తే ప్రభుత్వం దృష్టికి సమస్యను మరింతబలంగా తీసుకెళ్లవచ్చని వివరించారు.

**అన్ని పార్టీల మద్దతుతో ఉద్యమం!..**

కోర్టు ఏర్పాటుకోసం మండలంలోని అన్నిరాజకీయ పార్టీల మద్దతును కూడగట్టి, అఖిలపక్షంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలకున్యాయం అందుబాటులో ఉండటం వారిప్రాథమిక అవసరమని ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని నాయకులు కోరారు. అఖిలపక్ష సమావేశంలో సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి జిల్లా కలెక్టర్, హైకోర్టు సంబంధిత ప్యానల్, న్యాయశాఖ మంత్రి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వినతి పత్రాలు సమర్పించనున్నట్లు సమావేశనిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ వళ్ల రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, రంపచోడవరం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బీరక సూర్య ప్రకాష్ రావు,ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,వై.కా.పా జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ( బాలు), వైసీపీ సీనియర్ నాయకులు ముత్యాల మురళి, మాజీ ఉప సర్పంచ్ వడ్డాణపు చిన్న రాజారావు, వైసీపీ నాయకుడు మోడెం నరేష్, సీ.పీ.ఎం సీనియర్ నాయకుడు సోడే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.విలీన మండలాల న్యాయవాదులు మోసం సంజీవరావు,ఇళ్ల చిన్నారెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొని కోర్టు ఏర్పాటు అవసరాన్ని వివరించారు.

# మంత్రి ,కలెక్టర్ చేతులు మీదుగా స్వచ్ఛ అవార్డ్ అందుకుంటున్న ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు

**స్వచ్ఛతలో శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపు**

**డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు కృషికి స్వచ్ఛ అవార్డు**




**బేతంచెర్ల:అక్టోబర్ 3(ప్రజా జ్యోతి)**శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రం ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, భక్తులకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేసిన శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులుకు స్వచ్ఛ అవార్డు లభించింది. న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతతో పాటు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, పరిసరాల అభివృద్ధి వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నారు.

**బాధ్యతను సేవగా భావిస్తూ...**

ఎం. రామాంజనేయులు తన పదవిని కేవలం అధికారిక బాధ్యతగా కాకుండా, భక్తులకు సేవ చేసే అవకాశంగా భావిస్తూ పనిచేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలయ నిర్వహణలో క్రమశిక్షణ, పరిశుభ్రత, సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ సిబ్బందిని కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రత్యేకంగా స్వచ్ఛత విషయంలో ఆయన తీసుకున్న చర్యలు ఆలయ ప్రాంగణంలో స్పష్టమైన మార్పును తీసుకువచ్చేలా ఉన్నాయి. పరిశుభ్రమైన పరిసరాలు భక్తుల్లో సానుకూల భావనను కలిగించడంతో పాటు, ఆలయ ప్రతిష్ఠను మరింత పెంచే విధంగా ఉంటాయని ఆయన భావిస్తున్నారు.

**అవార్డు వెనుక సమష్టి కృషి**

తనకు లభించిన స్వచ్ఛ అవార్డు ఆలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపుగా ఎం. రామాంజనేయులు పేర్కొన్నారు. ఆలయాన్ని మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్తులోనూ నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ ఆలయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులుకు స్వచ్ఛ అవార్డు దక్కడం పట్ల ఆలయ సిబ్బంది, భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆయన సేవలకు గుర్తింపుగా నిలవడంతో పాటు, మరింత ఉత్సాహంతో సేవలను కొనసాగించేందుకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.భక్తుల సౌకర్యం.. ఆలయ పరిశుభ్రత.. సేవా భావం అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఎం. రామాంజనేయులు కృషి శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రం అభివృద్ధిలో ప్రత్యేకంగా నిలుస్తోంది.

# బడి బయట పిల్లలు లేని సమాజమే లక్ష్యం




**వలసలతో బడికి దూరమవుతున్న పిల్లలకు అండగా సీజనల్ హాస్టళ్లు**

**ఎం వి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం..**

**హోళగుంద,అక్టోబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ –** మండలంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థుల నిరంతర హాజరును పెంచడం, ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఎం.వి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.వి. ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ.. వలసల కారణంగా విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి, వారి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. చదువును మధ్యలో నిలిపివేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.మండలంలోని గజ్జెహళ్లి, వందవగలి, నేరణికి, హెబ్బటం, సులువాయి గ్రామాలను సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలుగా గుర్తించారు. ఆయా గ్రామాల్లో వలసల కారణంగా విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన విద్యా సదుపాయాలు కల్పించే అంశంపై సమావేశంలో చర్చించారు. హాజరుపై ప్రత్యేక దృష్టి పిల్లల నిరంతర హాజరును పర్యవేక్షించడం అత్యంత కీలకమని ఎం.వి. ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రతి నెలలో ఐదు రోజులకు పైగా గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి, వారి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకుని తిరిగి పాఠశాలకు తీసుకురావడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఎం.వి. ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల నిరంతర హాజరుతో పాటు బాలల హక్కుల పరిరక్షణకు పాఠశాలలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి తరగతి గదిలో నిరంతరంగా కొనసాగేందుకు వారి కుటుంబ పరిస్థితులు, నేపథ్యాన్ని ఉపాధ్యాయులు అర్థం చేసుకోవాలని వెంకటరెడ్డి కోరారు. పిల్లలను తరగతి గది కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు, ప్రతి విద్యార్థిని సమానంగా గౌరవించే వాతావరణాన్ని పాఠశాలల్లో కల్పించాలని అన్నారు. ఇలాంటి సానుకూల వాతావరణం ఉన్నప్పుడే విద్యార్థుల్లోని సామర్థ్యాలను వెలికితీసి, వారి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా కృషి చేయగలరని పేర్కొన్నారు. వలసల కారణంగా పిల్లలు విద్యకు దూరం కాకుండా చూడటంలో సీజనల్ హాస్టళ్ల ఏర్పాటు కీలకమైన చర్య అని సమావేశంలోఅభిప్రాయపడ్డారు. గుర్తించిన గ్రామాల్లో తదుపరి చర్యలు చేపట్టడం, అవసరమైన విద్యా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో ఎం.వి. ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకటరెడ్డి, స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు."ప్రతి బిడ్డకు విద్య -- బడి బయట పిల్లలు లేని సమాజమే లక్ష్యం" అనే నినాదంతో విద్యాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## గొల్లప్రోలులో "సేవా చిత్ర" కార్యక్రమం: విద్యార్థుల ప్రతిభను పరిశీలించిన బీజేపీ నాయకులు



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** సేవా సంకల్ప్ అభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం "సేవా చిత్ర" కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు విద్యార్థుల ప్రతిభను, వారు గీసిన చిత్రాలను స్వయంగా పరిశీలించి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు చిత్రలేఖనం , వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ముఖ్యంగా "వికసిత భారత్ ఏ 2047" అనే అంశంపై విద్యార్థినులు వేసిన చిత్రాలు, వారు వ్యక్తపరిచిన దేశభక్తి భావాలు ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో దేశభక్తిని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే వికసిత భారత్ లక్ష్య సాధనలో నేటి యువత, విద్యార్థులు అత్యంత కీలక పాత్ర పోషించాల్సి ఉందనన్నారు. విద్యార్థులు తమ భావాలను చిత్రాల రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మలిరెడ్డి నారాయణరావు, పోసిన సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి చీపూరి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు మేడసాని కామరాజు, కిసాన్ మోర్చా నాయకులు బోడకుర్తి వెంకటరమణ తదితర ముఖ్య నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గాడ శివాలయంలో వైభవంగా 21 రకాల ద్రవ్యాలతో స్వామివారికి అభిషేకం



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** దుర్గాడ గ్రామ వేంచేసియున్న ఉమామహేశ్వర స్వామి వారి ఆలయంలో స్వర్ణోత్సవ - బ్రహ్మోత్సవముల సందర్భంగా నిర్వహిస్తున్న 108 రోజుల భజన కార్యక్రమంలో భాగంగా శనివారం 42వ రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం, స్వామి వారి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం కలసి వచ్చిన విశేష పర్వదినం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా దుర్గాడ శివయ్యకు 21 రకాల విశేష ద్రవ్యములతో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కన్నులపండువగా చేశారు. అనంతరం స్వామివారిని తులసిమాలలతో నయనమనోహరంగా అలంకరించారు.ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామివారికి నీరాజన హారతులు, మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవా కమిటీ సభ్యులు, అర్చకులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం దాతలకు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్మశాన వాటికను పరిరక్షించండి.. సెల్ టవర్ అనుమతులు రద్దు చేయండి!

**తహసీల్దార్‌కు నందిగామ దళితుల మొర**

**జేసీబీల విధ్వంసాన్ని వెంటనే ఆపాలని డిమాండ్**

**క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే చేయిస్తామని తహసీల్దార్ హామీ**



**ఎటపాక, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** తరతరాలుగా పూర్వీకుల అంత్యక్రియలు నిర్వహిస్తున్న పవిత్ర స్మశాన వాటికలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేసి, ఆ భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నందిగామ గ్రామ దళితులు ఎటపాక తహసీల్దార్ కె. శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. శనివారం నందిగామ గ్రామ సచివాలయం వద్ద దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు తహసీల్దార్‌ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత గ్రామస్తులు, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నందిగామ గ్రామంలోని ఎస్సీ (మాల, మాదిగ) వర్గాలకు చెందిన 5.00 ఎకరాల స్మశాన వాటిక భూమిని బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం పేరుతో అధికారులు ధ్వంసం చేయడం అత్యంత శోచనీయమని మండిపడ్డారు. జేసీబీలతో చదును చేస్తూ సమాధులను ధ్వంసం చేసే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, పనులను అడ్డుకుంటూ ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

**దళితుల ప్రధాన డిమాండ్లు:**

పనుల తక్షణ నిలుపుదల: స్మశాన భూమిలో జరుగుతున్న జేసీబీ తవ్వకాలు, బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలి.

**రెవెన్యూ రికార్డుల్లో నమోదు:** 5.00 ఎకరాల స్మశాన భూమిని ఎస్సీ (మాల, మాదిగ) వర్గాల శాశ్వత స్మశాన వాటికగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసి, పక్కాగా హద్దు రాళ్ళు నాటాలి.

**ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపు:** టవర్ నిర్మాణానికి గ్రామంలోని ఇతర నిరుపయోగ ప్రభుత్వ భూమిని కేటాయించి, దళితుల మనోభావాలతో ముడిపడి ఉన్న స్మశాన భూమిని యథాతథంగా కాపాడాలి.స్మశాన స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్ వినతిపత్రం స్వీకరించిన అనంతరం తహసీల్దార్ కె. శ్రీనివాసరావు గ్రామస్థులతో కలిసి క్షేత్రస్థాయిలో వివాదాస్పద స్మశాన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆయన రెవెన్యూ సిబ్బందితో సమగ్ర సర్వే చేయించి, స్మశాన వాటికకు స్పష్టమైన హద్దులు నిర్ణయించి రక్షణ చర్యలు చేపడతామని బాధితులకు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారమయ్యే వరకు దళితుల మనోభావాలకు భంగం కలగకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కంచర్ల వీరేంద్ర, ప్రజా నాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.వి., ఎమ్మార్పీఎస్ నాయకులు మాడుగుల ప్రసాద్, అనపర్తి రామకృష్ణ, కొత్తపల్లి నితిన్, సూదిపాక మల్లయ్య, మోదుగు ప్రశాంత్, మోదుగు వినయ్, మాజీ ఉప సర్పంచ్ బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు కందుల సతీష్, గ్రామ ప్రముఖులు పాలకుర్తి సుందర్రావు, ధారా రవి, పసుపులేటి ప్రవీణ్, కుచ్చులపాటి అప్పారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెందుర్తి రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** చెందుర్తి గ్రామంలో గల రైతు సేవా కేంద్రాన్ని , పరిసర పంట పొలాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వి.టి. రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతు సేవా కేంద్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎరువుల పంపిణీ ప్రక్రియను, అలాగే పంట నష్టానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కేంద్రంలోని పలు రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పంట పొలాల పరిశీలన అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పంటకు 'అగ్గి తెగులు' ఆశించే అవకాశం ఉందని రైతులను అప్రమత్తం చేశారు. ఈ తెగులు నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లీటరు నీటికి 0.6 గ్రాముల చొప్పున ట్రైసైక్లోజోల్ మందును కలిపి, ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని తయారు చేసుకుని, చేనంతా బాగా తడిచేలా పిచికారీ చేయాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ గ్రామ ఉద్యాన సహాయకుడు ఓలేటి శివాజీ, రైతులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ ఎన్నికలపై తల్లిదండ్రుల ఆగ్రహం




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)**కడప జిల్లా బద్వేలు మండలం చింతలచెరువు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల విద్యా కమిటీ ఎన్నికలు తీవ్ర వివాదానికి దారితీశాయి.పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలను ప్రధానోపాధ్యాయుడు ఏకపక్షంగా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉన్న టీడీపీ నాయకుల ఒత్తిడితో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులనే చైర్మన్, వైస్ చైర్మన్ గా నియమించారని, సామాన్య తల్లిదండ్రులకు అవకాశం కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే విద్యా కమిటీ ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశం ఇవ్వాలని, కానీ ఇక్కడ ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా హడావుడిగా ఎన్నికలు ముగించారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ ఆరోపణలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ వెస్లీ గారిని వివరణ కోరగా ఎన్నికలు పూర్తిగా ప్రభుత్వ జీవో ప్రకారమే నిర్వహించామని గతంలో చైర్మన్ గా రెండుసార్లు పనిచేసిన వ్యక్తి మూడోసారి అదే పదవికి పోటీ చేయడానికి అనర్హుడని జీవోలో స్పష్టంగా ఉందని ఆ నిబంధనను అనుసరించే కొత్త వారికి అవకాశం కల్పించామని మాపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఎన్నికలు పారదర్శకంగానే జరిగాయి అని వివరణ ఇచ్చారు. అయితే ప్రధానోపాధ్యాయుడి వివరణను గ్రామస్తులు తోసిపుచ్చుతున్నారు. జీవో సాకుతో తమకు నచ్చని వారిని తప్పించారని, రాజకీయ జోక్యంతోనే ఈ ఎన్నికలు జరిగాయని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై మండల విద్యా శాఖ అధికారి స్పందించి విచారణ జరిపి, తిరిగి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీకృష్ణ ఆలయంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి ప్రత్యేక పూజలు





**కంబదూరు అక్టోబర్: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు:** మండల పరిధిలోని కూరాకులపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీకృష్ణ భగవానుడి ఆలయంలో 42 రోజుల పూజా కార్యక్రమాలు శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామ యాదవ కుల సోదరుల ఆహ్వానం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి,కి ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలంలో శనివారం పలు ఆత్మీయ పరామర్శలలో మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో గురుగుబెల్లి కొండలరావు మెట్ట ఆదిశీభట్టు మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు .ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ ప్రతినిధి మెట్ట.ఆనంద్ , మాజీ వైస్ చర్పంచ్ గురుగుబెల్లి అప్పల నాయుడు,మాజీ ఎం పి టి సి ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, మెట్ట సూర్యనారాయణ బొడ్డేపల్లి మన్మథరావు, గురుగుబెల్లి ప్రసాద్ రావు పెడాడ నరసింగరావు సూర్యప్రకాష్ పొన్నాడ శ్రీకాంత్, బగాది వరహాలు, బొడ్డేపల్లి గడ్డెన్ననాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుంపర్రులో శెట్టిబలిజ గ్రామ పెద్దల సమావేశం. 800 మంది హాజరు

### కార్తీక మాసంలో ఆచంటలో బీసీ కులాల వన సమ్మేళనంకు పిలుపు.




**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 3.** బీసీ కులాల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో యలమంచిలి మండలం గుంపర్రులో కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు నివాసంలో శెట్టిబలిజ సంఘం గ్రామ పెద్దల ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 800 మంది శెట్టిబలిజ గ్రామ పెద్దలు, నాయకులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంగ నాగేశ్వరరావు గ్రామ పెద్దలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం శెట్టిబలిజ వర్గంతో పాటు బీసీ కులాల ఐక్యత, సామాజిక అభివృద్ధి, పేద కుటుంబాలకు చేయూత వంటి అంశాలపై చర్చించారు. రానున్న కార్తీక మాసంలో బీసీ వర్గంలోని అన్ని కులాలను కలుపుకొని ఆత్మీయ వన సమ్మేళనం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆచంట మార్కెట్ యార్డులో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గ్రామ పెద్దలు సుముఖత వ్యక్తం చేశారు. అన్ని బీసీ కులాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులను భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఆత్మీయ సమావేశంలో కారుణ్య ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న శెట్టిబలిజ కుటుంబాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు.భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచేలా కారుణ్య ట్రస్ట్ సేవలను మరింత విస్తరిస్తామని తెలిపారు. తనకు వచ్చే ఆదాయంలో 70 శాతం ప్రజా సేవకు కేటాయిస్తానని పేర్కొంటూ "ఆపదలో ఉన్న వారికి నేనున్నాను" అనే భరోసాతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. శెట్టిబలిజ నాయకుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలను ఆచంట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయిస్తే, విగ్రహాలను తయారు చేయించి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తుంగ నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ.శెట్టిబలిజ వర్గానికి చెందిన తుంగ నాగేశ్వరరావు ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి తమ వర్గంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. సమావేశం అనంతరం హాజరైన గ్రామ పెద్దలు, నాయకులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు తుంగ నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రెండున్నరపళ్ళు గడిచినా పథకాలు జాడఎక్కడ!..







సూపర్ సిక్స్ పథకాల హామీలు ఎక్కడ!...

పాలనగాడి తప్పిందని అధికార పార్టీపై తీవ్ర విమర్శలు!..

మాజీశాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి!..

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వై.ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూత రైతు భరోసా, ఇంటి పట్టాలు, ఆరోగ్యశ్రీ, వంటి అద్భుతమైన పథకాలు వచ్చాయని ప్రస్తుతం వాటి జాడ తెలియడం లేదని, మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, ప్రశ్నించారు. వరరామచంద్రాపురం, మండలం పెద్దమట్టపల్లి, గ్రామంలో శనివారం మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం, విస్తృత స్థాయి, ముఖ్యకార్యకర్తలు సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి, హాజరై మాట్లాడుతూ గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ, హయాంలో అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా, చేయూత, రైతు భరోసా, ఇంటి పట్టాలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండున్నర ఏళ్ళకాలంలో ఒక్కమంచి పథకం కూడా ప్రజలకు అందలేదని, విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. పాలన గాడితప్పిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రెసిడెంట్ మాదిరెడ్డి సత్తిబాబు, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు ముత్యాల మురళీకృష్ణ, మండల ప్రెసిడెంట్లు వడ్లపూడి చిన్న రాజారావు, బంధం రాజు, మోడెం నరేష్,బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ ముత్యాల రాంబాబు,యూత్ మండల ప్రెసిడెంట్ కడపల బాలరాజు,మాజీ సర్పంచ్ కోట్ల బాలరాజు, రాజుపేట ఉప సర్పంచ్ ఇంచురి రాము,రైతు విభాగ మండల అధ్యక్షులు గూటాల ముత్యాలరావు, మహిళా మండలి అధ్యక్షురాలు బంధం విజయలక్ష్మి, ఆసు లక్ష్మణ్, కుంకా నాగేశ్వరరావు, భూపాలపల్లి వీరాస్వామి, గుంపున పల్లి చైతన్య, గుజ్జల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

### - తండ్యాం ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు బహిరంగ ప్రదర్శన
### - వర్మీ కంపోస్ట్ ఉత్పత్తిని పెంచాలి ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు







**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**మండలంలోని పలు సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లలో వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి తక్కువగా ఉన్న నేపథ్యంలో ఉత్పత్తిని పెంచే చర్యల్లో భాగంగా తండ్యాం గ్రామంలోని ఉత్తమ పనితీరు కనబరుస్తున్న సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ వద్ద పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు శనివారం నాడు బహిరంగ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్. వాసుదేవరావు ,డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం వర్మీ కంపోస్ట్ తయారీకి అవసరమైన వ్యర్థాల ఎంపిక, వాటిని సక్రమంగా అమర్చే విధానం, తేమను కాపాడటం, వానపాముల వినియోగం, కంపోస్ట్ సిద్ధమయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్షంగా వివరించారు. తండ్యాం ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు ప్రత్యక్షంగా చూపించారు.అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ప్రతీ పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలనన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రతీ పంచాయతీ అన్ని రంగాల్లో ముందజలో ఉంచాల్సిన బాధ్యత ఆయా పంచాయతీ సెక్రటరీ లదేనని పేర్కొన్నారు.సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లలో సేకరించిన తడి వ్యర్థాలను సక్రమంగా వినియోగించి నాణ్యమైన వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. ప్రతి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌లో వర్మీ కంపోస్ట్ ఉత్పత్తిని పెంచేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించడం ద్వారా వ్యర్థాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు.వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా సేంద్రియ ఎరువును అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు తండ్యాం ఎస్‌డబ్ల్యూపీసీ తరహాలోనే మిగిలిన కేంద్రాలు కూడా ఉత్తమ పనితీరు కనబరిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తండ్యాం పంచాయతీ కార్యదర్శి శంకర్ రావు ,మాజీ సర్పంచ్ కిలారి భాస్కర రావు ,29 పంచాయతీల కార్యదర్శులు గ్రీన్ అంబాజీదర్లు పాల్గొన్నారు.

## బన్నీ ఉత్సవాలు, స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

గొడవలకు దూరంగా ఉండాలి..

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై దిలీప్ కుమార్ గురజాల



**హోళగుంద,అక్టోబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ –** రాబోయే దసరా బన్నీ ఉత్సవాలు, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హొళగుంద ఎస్సై సూచించారు. కొత్తపేట గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బన్నీ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణం లో, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి గొడవలకు వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని సంయమనంతో వ్యవహరించాలని కోరారు.అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని, ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు పాల్పడరాదని సూచించారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.మహిళలపై ఎలాంటి నేరాలకు పాల్పడరాదని, మహిళలను గౌరవించాలని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.బన్నీ ఉత్సవాలు, ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్సై కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేలంకలో ఎరికిరెడ్డి నాగమణి కుటుంబానికి పలువురి పరామర్శ

## జర్నలిస్ట్ సుబ్బు తుమ్మల అత్తగారు నాగమణి మృతికి ప్రముఖుల సంతాపం





**కాకినాడ జిల్లా అక్టోబర్ 03(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్ట్ సుబ్బు తుమ్మల అత్తగారు, స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి చిత్రపటానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. నాగమణి కుటుంబ సభ్యులను, ఆమె అల్లుడు జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి అడబాల వెంకటేశ్వరరావు,యర్రవరం మాజీ ఎంపీటీసీ మైరాల కనకరావు, ప్రైమ్ 9 రిపోర్టర్ ప్రతి శ్రీనివాసరావు, అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాధ్, ఉమర్ ఆలీషా స్కూల్ కరెస్పాండంట్ ఆకుల నవీన్, కోలా వెంకట్, రామవరం టీడీపీ నాయకులు తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అలాగే రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పైల బోస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు తనయుడు, జనసేన నాయకులు వరుపుల రాజబాబు, లింగంపర్తి జనసేన నాయకులు అల్లు తాతాజీ కూడా నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకటరమణ, నాయకులు పసుపులేటి సత్యనారాయణ, మళ్ల నాగబాబు, యల్లపు నానాజీ, వెలుగు రిపోర్టర్ పెనగంటి గోవింద్ తదితరులు నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యులు దలే చిట్టిబాబు, పోతులూరు మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, కాకినాడ జిల్లా వైసీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కూసుమంచి సూర్యప్రకాష్, రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి పెయ్యల రాజా, 6 టీవీ రిపోర్టర్ దాకారపు కృష్ణ, హరిదాసుల శివ, దలే నాని, శ్రీ సూర్య విద్యాసంస్థల అధినేత కొల్లుమళ్ల వీరబాబు, సూర్నీడి వీర గంగాధర్ తదితరులు కూడా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. జర్నలిస్ట్ మిత్రులు ఉడతా అప్పారావు, పెంటకోట సాయి తదితరులు నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించి జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగమణి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు తీవ్ర విషాదంలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, జర్నలిస్టులు వేలంకకు చేరుకుని కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎరుబంది సూరిబాబు, వీరంరెడ్డి రమేష్, అరిపి పోలీస్, ఎరికిరెడ్డి బాబురావు, ఎరికిరెడ్డి భూషణం, ఎరికిరెడ్డి బాబ్జి, ఎరికిరెడ్డి అప్పన్న, ఎరికిరెడ్డి రమేష్, ఎరికిరెడ్డి శివ, ఎరికిరెడ్డి ప్రవీణ్, ఎరికిరెడ్డి శ్రీరామ్, ఎరికిరెడ్డి గణేష్, ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పామిడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'వికసిత్ భారత్' చిత్రలేఖన పోటీలు

**ప్రజాజ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్

**తైక్వాండో గోల్డ్ మెడలిస్ట్ మనోజ్ కు ఘన సన్మానం:**

ఆభారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, పామిడి బిజెపి మండల అధ్యక్షులు చౌహాన్ అంజినాయక్ ఆధ్వర్యంలో స్థానిక టి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా దేశవ్యాప్త పిలుపు మేరకు "25 కోట్ల చిన్నారుల కలల చిత్రలేఖన - వికసిత్ భారత్" పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ చిత్రలేఖన పోటీల్లో సుమారు 80 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి పామిడి మండల రెవెన్యూ అధికారి షర్మిల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. చిన్నారుల ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా మెమొంటోలు (జ్ఞాపికలు) అందజేశారు.ఇదే వేదికపై, జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్ (స్వర్ణ పతకం) సాధించి పామిడి పేరు నిలబెట్టిన విద్యార్థి రాచేపల్లి మనోజ్ ను అలాగే ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు కుమార్తె హేమ సుప్రియ కు మూమెంట్ రావడం జరిగినది బిజెపి నాయకులు మరియు అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనోజ్ ను ఇంతటి విజేతగా తీర్చిదిద్దిన తైక్వాండో మాస్టర్ తలారి తులసి రామ్ ను అధికారులు, బిజెపి నాయకులు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం.కె. కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు సుందరయ్య, మల్లికార్జున చారి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ పూజాలక్ష్మి దేవి, ఓబీసీ ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, నరేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మనవి.ఆర్.పురం మండలంలో!.. నేడు బైక్ యాత్ర!..





**5న ఐ.టీ.డీ.ఏ,ముట్టడి!..**

**సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు!..**

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలంలో నేడు బైక్ యాత్ర, 5న ఐ.టీ.డీ.ఏ,ముట్టడి విజయవంతం చేయాలని సి.పి.ఎం,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు.పిలుపునిచ్చారు. శనివారంవి. ఆర్.పురం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని పార్టీ ముఖ్య కార్యకర్త స్వగృహంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారంచేపట్టనున్న భారీ బైక్ యాత్రను, అలాగే ఈ నెల 5వ తేదీన (సోమవారం) చింతూరు ఐ.టీ.డీ.ఏ, ముట్టడి కార్యక్రమాన్ని, ప్రజలు, పోలవరం నిర్వాసితులు, సి.పి.ఎం, పార్టీ శ్రేణులు, గిరిజనులు, గిరిజనేతర ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని, విజ్ఞప్తి చేశారు. మండలంలోని గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో పరిష్కారం కాకుండా ఉన్న ప్రజా సమస్యల పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బైక్ యాత్ర మండల ప్రజలను, యవతను చైతన్య పరిచేందుకు ఆదివారం వి.ఆర్. పురం మండల కేంద్రంలో నిర్వహించే బైక్ యాత్రలో నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గిరిజనుల హక్కులు, పరిహారం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 5న చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద నిర్వహించే ముట్టడి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు. సత్తిబాబు, కారం సుందరయ్య, లక్ష్మీనగరం శాఖ కార్యదర్శి నాగరాజు, లక్ష్మీనగరం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాడుఉన్న వరద పరిస్థితుల నేపథ్యంలో!.. వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ!..

**ముంపు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, నూనె తదితర సరుకులు అందజేత!..**

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 3(ప్రజాజ్యోతి ప్రతినిధి)** సెప్టెంబర్ నెలలో శబరి, గోదావరి నదులకు వచ్చిన వరదల కారణంగా ముంపునకు గురై ఇబ్బందులు ఎదుర్కొన్న, వరరామచంద్రాపురం, మండలంలోని పలు గ్రామాల బాధిత కుటుంబాలకు శనివారం తహసీల్దార్, సరస్వతి,కూటమి నాయకుల చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రస్తుతం వరద పరిస్థితి లేకపోయినప్పటికీ, సెప్టెంబర్ లో వరదల ప్రభావానికి గురైన కుటుంబాలకు సహాయక చర్యల్లో భాగంగా ఈ సరుకులను అందజేశారు. మండలంలోని వడ్డిగూడెం, శ్రీరామగిరి, చొక్కనపల్లి, రామవరం, రామవరం పాడు, చొపల్లి, సోములగూడెం, కోపల్లి, అడవి వెంకన్న గూడెం, పోచవరం, చింతరేవుపల్లి, గుండుగూడెం, పత్తిపాక, తుష్టివారిగూడెం తదితర గ్రామాల్లో వరద ప్రభావిత కుటుంబాలను గుర్తించి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, వంటనూనె, ఉప్పు తదితర నిత్యావసర సరుకులను, అందజేశారు. వరదల సమయంలో ఇళ్లచుట్టూ నీరుచేరడంతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడి, రోజువారీ జీవనం స్తంభించడంతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతంపరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ,అప్పటి వరదల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు సహాయం అందించేందుకు అధికారులు చర్యలుచే పట్టారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి వరదల సమయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు బాధితులకు అందుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు.నిత్యావసర సరుకులు అందజేయడంతో బాధిత కుటుంబాలు అధికారులకు



ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, తెలుగుదేశం పార్టీ ఆఫహ్యాక్షు8 బొర్రా నరేష్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ఆదినారాయణ ,జనసేన పార్టీ వీరమహిళ ప్రమీల, సూరిబాబు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే ఆర్ డి టి లక్ష్యం

ధర్మవరంలో విశేష స్పందన భారీగా హాజరైన యువ క్రికెటర్లు

గ్రామీణ వర్గాలకు వృత్తి నైపుణ్య శిక్షణే లక్ష్యం

మచ్చా రామలింగారెడ్డి -- ఆర్‌డిటి అభివృద్ధి కమిటీ ఛైర్మన్



**గుంతకల్లు (ప్రజా జ్యోతి) ప్రతినిధి అక్టోబర్ 3:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి యువ క్రికెటర్లను ప్రోత్సహిం చడమే లక్ష్యంగా వారిలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి మంచో ఫెర్రర్ నూతన కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారని అందులో ప్రతి ఒక్కరూ యువ క్రికెటర్లు భాగస్వాము లై ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపు నిచ్చారు. ధర్మవరం పట్టణం నందు గల ఆర్డిటి మైదానం నందు శనివారం ఉదయం రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం ప్రారంభ మైంది పెద్ద ఎత్తున ధర్మవ రం ప్రాంతం చుట్టుపక్కల ఉన్న యువ క్రికెటర్లు వంద లాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వర్ధమాన క్రికెట్ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, మద్దతు ఇవ్వడం ద్వారా గ్రామీణ వర్గాలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించడమే ఆర్‌డిటి లక్ష్యమని, ఇందుకోసం వనరుల వినియోగం, నిరంతర సాధన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నామని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మచ్చా రామలింగా రెడ్డి తెలిపారు. ఆర్‌డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ గురించి వివరిం చారు. ఆటగాళ్ల అభివృద్ధికి నిరంతర సాధన చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతిభావంతు లైన ఆటగాళ్లు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన ప్రోత్సహిం చారు. తదుపరి దశల కోసం ఎంపికలు, మ్యాచ్‌లు, ఫిట్‌నెస్ శిక్షణ ద్వారా అభ్యర్థులను గుర్తిస్తామని ఆయన తెలిపారు. . ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న తల్లిదండ్రులకు మరియు పీఈటీఎస్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియలో సెలెక్టర్లు యుగంధర్ విజయ రాజు, ప్రశాంత్ హరినాథ్ రెడ్డి, సాయి కార్తీక్, ఆర్డీటీ కోఆర్డినేటర్ ప్రవీణ్ ధర్మవరం క్రికెట్ కోచ్ రఫీ బత్తలపల్లి క్రికెట్ కోచ్ రాజశేఖర్, సీనియర్ క్రికెటర్లు మహిళా క్రికెటర్లు పాల్గొన్నారు.

# కరువు మండలాల జాబితాలో మూడు మండలాలను చేర్చాలి-

ఎర్రకోట రాజీవ్ రెడ్డి.



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):** కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు రూరల్ మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో వర్షాభావంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతులు చెల్లించిన పంటల బీమా ప్రీమియానికి అనుగుణంగా నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మూడు మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపరిహారం, బీమా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎమ్మిగనూరు మండలం రూరల్ మాజీ ఎంపీపీ గొల్ల కేసన్న, మాజీ జడ్పిటిసి భాస్కర్,రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరూపాక్షి రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొటెకల్ లక్ష్మన్న, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు సోమలగూడూరు వెంకటేశ్వర రెడ్డి, మండల పంచాయతీరాజ్ అధ్యక్షులు గంజల్ల మహేష్ రెడ్డి మల్లికార్జున, రాఘవేంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరసన దీక్ష



**గుంతకల్లు అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** ఏపీ విఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గుంతకల్లు తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గుంతకల్లు మండలం వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేపట్టిన నిరసన దీక్ష శనివారం రోజుకు 18వ రోజు చేరుకుంది. సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ గత నెల 16వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా సహాయ నిరాకరణ చేసి రిలే నిరాహార దీక్షలను నిర్వహిస్తున్నా దీక్ష శనివారం రోజుకు18 చేరుకుందని, గ్రామ రెవెన్యూ సహాయకులుగా వీఆర్ఏలు అనేక సంవత్స రాలుగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలను అందిస్తున్నాం. అయితే రాష్ట్ర ప్రభుత్వం తమకు పే స్కేల్ ను అందించకుండా గౌరవ వేతనం ను 10,500 రూపాయలు ఇచ్చి వారితో వెట్టిచాకిరిని చేయించు కోవడం జరుగుతున్నది. ప్రభుత్వం ఇస్తున్న వేతనా లు సరిపోకపోవడంతో తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను అంగీకరించిం దని, వారికి పే స్కేల్ ను అమలుపరిచి, ప్రమోషన్లు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత ప్రభుత్వం వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించ కుండా తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల కు పే స్కేలును అమలుపరచి నామిని వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలి ఉన్నత చదువులు చదువుకున్న వారికి రెవెన్యూ శాఖలోనే ప్రమోషన్లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు హరిప్రసాద్, రాజు, అరుణ్, రామాంజనేయులు, నాగరాజు, మస్తానయ్య, వీరప్పాయ్య, తిమ్మప్ప, మహేష్, లాలుస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకేనా .. స్వర్ణగ్రామ సచివాలయం...?

- లోపించిన అధికారుల పర్యవేక్షణ
- ఇష్టానుసారంగా విధులకు వస్తూ.. వెళ్తున్న సిబ్బంది
- గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి దిక్కెవరు..?

**రామాపురం, అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వ సేవలను కల్పించడం, వారి సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువ పత్రాలు కల్పించడం స్వర్ణ గ్రామం సచివాలయ పరిధిలోని సిబ్బంది కార్యాచరణ. కానీ రామాపురం మండల పరిధిలోని స్వర్ణ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని కేంద్రాలలో ఇష్టానుసారంగా సిబ్బంది వ్యవహరించడం పట్ల ప్రజలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా సిబ్బంది కార్యాలయానికి హాజరు కావడం, అలాగే ముందుగానే కార్యాలయం నుంచి వెళ్లిపోవడం లాంటి చేష్టలతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడం వలన స్వర్ణ గ్రామ సచివాలయం సిబ్బంది నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తూ ప్రజలకు సహకరించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలకు ఏదో చేస్తారని భావించిన స్వర్ణ గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలకు సక్రమైన సేవలు అందించేనా అనే అనుమానాల్లో మండల పరిధిలో ప్రజల వ్యక్తం చేస్తున్నారు.

**- అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో సచివాల సిబ్బంది నిర్లక్ష్యం**

అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో నల్ల గుట్ట పల్లి పంచాయితీ స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని సచివాలయ గ్రామ పరిధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయ సిబ్బంది ఉదయం 10 గంటలకు రాకుండా వాళ్ళు ఇష్టారాజంగా 11:00 గంటల కు



సచివాలయం రావడమే కాకుండా, సాయంత్రం 3:30 గంటలకు తిరిగి ఇంటికి వెళుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సచివాలయాల్లో ఒక చిపర్ తప్ప ఎవరు ఉండరని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను గ్రామ అధికారులు ప్రజాప్రతినిదులు పట్టించుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో గ్రామ అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యం వలన ప్రజా సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- మండల వ్యాప్తంగా కొనసాగుతున్న ఇదే తీరు..**

మండల పరిధిలో ఉన్న దాదాపు స్వర్ణ గ్రామ సచివాలయ కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామ స్వర్ణ సచివాలయ కేంద్రంలో సక్రమంగా విధులు నిర్వహించే సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారని, ఎవరైనా ప్రశ్నిస్తే ఎదురు దాడి చేస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. చాలా సేపు అక్కడే వేచి ఉన్న ప్రజలు సిబ్బందిని అడిగితే మాకేం పనులు లేవా..? మీకోసం మేము ఇక్కడికి వచ్చి కూర్చొని పని చేయాలా..? అని న దౌర్జన్యం చేస్తున్నారు. దీంతో చేసేది ఏమీ లేక శాఖల వారీగా సంబంధిత పనుల కోసం వచ్చిన ప్రజలు



సిబ్బంది కోసం వేచి చూస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు కల్పించుకొని సకాలంలో స్వర్ణ గ్రామ సచివాల సిబ్బంది హాజరయ్యేలా చూడాలని, తద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఆయా గ్రామ ప్రజల కోసమే స్వర్ణ గ్రామ సచివాలయాలు ఉన్నాయని నిరంతరం రాష్ట్ర, జాతీయ స్థాయి నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్న క్రమంలో ప్రజలకు అనువుగా ఇక్కడ సిబ్బంది ప్రజలకు సహకరించకపోగా సమయానికి హాజరు కాకపోవడం విశేషం.

ఫొటో,: 1. సిబ్బంది లేక ఖాళీగా దర్శనమిస్తున్న కార్యాలయం 2. బోసిపోయిన నల్లగుట్ట పల్లి గ్రామ సచివాలయం

## కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం







**కౌతాళం, అక్టోబర్ 03 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి మరియు కర్నూలు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లద ఆచారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కౌతాళం మండలం వైఎస్సార్ సర్కిల్ ఉన్న విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుంచి ధర్నా అనంతరం ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డికి మరియు మండల వ్యవసాయ అధికారి శేషాద్రికి వినతిపత్రం అందజేయడం జరిగింది. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం అధ్యక్షుడు మరియు సిపిఎం మండల అధ్యక్షులు కూడా పాల్గొని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో ఆఫీసు వరకు పాదయాత్ర చేసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మేంబర్ మా బుసాబు, ఎమ్మెల్యే పిఏ వెంకటరామి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, ఏకాంబరం రెడ్డి, రామన్న గౌడ్,కుంటనహాల్ మాజీ సర్పంచ్ శివరాం మాజి సర్పంచులు పాల్ దినకర్, అవతారం,సక్రి తిక్కయ్య,వడ్డె రాము, కుంభళ నూర్ అనిల్, లింగారెడ్డి,యాదిరెడ్డి, నర్సిరెడ్డి, పాల్ రెడ్డి, తహేర్ వలి, వై.బీమేష్, ఎన్టీఆర్ నగర్ వీరేష్, ఇద్రుష్, ఉపేంద్ర బెస్తె మరి స్వామి, బెస్త నాగరాజు, బెస్త నారాయణ, రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్, ఎంపీటీసీ ముకన్నా, మహేంద్ర, మహమ్మద్, ఎన్టీఆర్ నగర్ బాషా, జీడి.ఖదర్,అనీఫ్ సుధాకర్ మండల వైఎస్ఆర్సిపి నాయకులు మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ నాయకులు రైతులు అనుబంధ కమిటీ నాయకులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన సుమారు 900 గ్రాముల బంగారు ఆభరణాలను కేవలం మూడు గంటల వ్యవధిలో కనిపెట్టి భాదితులుకు అప్పజెప్పిన సాలూరు టౌన్ పోలీసులు

**ప్రజాజ్యోతిన్యూస్ సాలూరు** సాంకేతిక, భౌతిక విశ్లేషణ ద్వారా చాకచక్యంగా దర్యాప్తు.. సుమారు కోటి రూపాయల విలువగల బంగారు ఆభరణాలు కనిపెట్టి యజమానులకు అప్పగింత... పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ (03.10.2026) సుమారు 900 గ్రాముల బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగు(సుమారు కోటి రూపాయల విలువ ) కనిపించకుండా పోయిన ఘటనలో సాలూరు టౌన్ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి, సాంకేతిక ఆధారాల విశ్లేషణతో పాటు క్షేత్రస్థాయిలో చేపట్టిన విస్తృత తనిఖీలను సమన్వయం చేస్తూ కేవలం మూడు గంటల వ్యవధిలోనే ఆ బ్యాగును గుర్తించి సురక్షితంగా బాధితుడికి అప్పగించారు. తేదీ 03.10.2026 మధ్యాహ్నం సుమారు 12.00 గంటలకు, సాలూరు పట్టణానికి చెందిన ఒక వ్యక్తి సాలూరు లోని ఒక బ్యాంకు లాకెర్ నుండి వారికి సంభందించిన సుమారు 900 గ్రాముల బంగారు ఆభరణాలు సొంత అవసరాల నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై తీసుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో, తన వద్ద ఉన్న సుమారు 900 గ్రాములు బంగారు ఆభరణాల బ్యాగును ద్విచక్ర వాహనం హుక్‌కు తగిలించుకుని కోట జంక్షన్ నుండి సాలూరు



పట్టణంలోని తెలగ వీధి వైపు వెళ్తుండగా, మార్గమధ్యలో ఆ బ్యాగు తెగి పడిపోయి కనిపించకుండా పోయినట్లు గుర్తించాడు.దీంతో బాధితుడు వెంటనే సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, తన బంగారు ఆభరణాల బ్యాగును గుర్తించి అప్పగించాల్సిందిగా పోలీసులను కోరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ శ్రీ ఎం. వెంకటేశ్వర రావు గారి మార్గదర్శకత్వంలో బంగారు ఆభరణాల బ్యాగును గుర్తించేందుకు రెండు

## స్వచ్ఛతలో సూర్యలంకకు రాష్ట్రస్థాయి గుర్తింపు

**స్వచ్ఛ బీచ్ అవార్డు ప్రదానం,అభినందించిన కలెక్టర్ వినోద్ కుమార్**

బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) స్వచ్ఛతలో సూర్యలంక బీచ్ మరోసారి ప్రత్యేక గుర్తింపు సాధించింది. పరిశుభ్రమైన పర్యాటక ప్రదేశాలు, వారసత్వ ప్రదేశాల విభాగంలో సూర్యలంక బీచ్‌కు రాష్ట్రస్థాయి స్వచ్ఛ బీచ్ అవార్డు లభించింది. విజయవాడలోని ఏ,వన్ కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జిల్లా పర్యాటక శాఖ అధికారి బెనహర్ అవార్డును అందుకున్నారు. సూర్యలంక బీచ్‌కు రాష్ట్రస్థాయి అవార్డు రావడం పట్ల జిల్లా కలె క్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పర్యాటక శాఖ అధికారులు, బీచ్ సూపర్వైజర్, సిబ్బందిని అభినందించారు. బీచ్ పరిశుభ్రతకు చేపడుతున్న నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు, అధికారుల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణతో సూర్యలంక రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు.బీచ్‌కు వచ్చే పర్యాటకులు, ప్రజల సహకారం కూడా అవార్డు సాధనలో కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో సూర్యలంకకు పర్యాటకుల రాక పెరుగుతోంద




న్నారు. బీచ్‌ను మరింత అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు సూర్యలంక బీచ్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో బీచ్ సూపర్వైజర్లు, ఈవెంట్ మేనేజర్లు, పర్యాటక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోహా చిన్నారి వైద్యం కోసం ముస్లిం ప్రజా హక్కుల పోరాట సమితి అనే వాట్స్ అప్ గ్రూప్ ద్వారా 1,50,000 ఆర్థిక సహాయం



**గుంతకల్లు అక్టోబర్ మూడు (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ఇవిటేషన్ సర్కిల్లో ప్రమాదంలో గాయపడి కర్నూలు లో చికిత్స పొందుతున్న జోహా అనే చిన్నారికి వైద్యం కోసం కేవలం ముస్లిం ప్రజా హక్కుల పోరాట సమితి అనే వాట్స్ అప్ గ్రూప్ ద్వారా 1,50,000 రూపాయలు సేకరించిన డబ్బును మొత్తం చిన్నారి ఇంటి వద్దకు వెళ్లి తల్లి దండ్రులకు దాతల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఆరిఫ్, గుజరీ మహమ్మద్ ఖాజా, వలి బాషా, మౌలా రహంతుల్లా, గఫార్ ఖాన్, ఏరూరు భాష, ఆటో ఖాజా, జాఫర్, రసూల్, మస్తాన్, బాబు, పోలా అల్లబాకాష్, అశోక్, మొహిద్దిన్, వలి, శిల్పి భాష, నూర్ భాష, షాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు బన్నీ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్ డి ఓ



**హోళగుంద, అక్టోబర్ 03, ప్రజా జ్యోతి న్యూస్ -** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాల సందర్భంగా ఆదోని ఆర్ డి ఓ అరుణదేవి దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.బన్నీ ఉత్సవాలు జరిగే పరిసరాలను పరిశీలించారు. ఈ నెల 21 న జరిగనున్న బన్నీ ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు లక్ష్మీరాజు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంటానహల్ గ్రామంలో ఘనంగా 9వ పోషకాహర మాసోత్సవ కార్యక్రమం




**కౌతాళం,అక్టోబర్ 04 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని కుంటానహల్ గ్రామంలో శనివారం రోజున అంగన్వాడి కేంద్రంలో 9వ పోషకాహార మాసోత్సవ కార్యక్రమం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ బి. చంద్రవతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు,మరియు ఐదేళ్ల లోపు చిన్నారులలో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు సమతుల్యమైన, ప్రొటీన్లు మరియు సూక్ష్మ పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని అందించడం అలాగే తక్కువ ఖర్చుతో ఇంట్లోనే లభించే ఆహార పదార్థాలతో ఎక్కువ పోషక విలువలు ఎలా పొందాలో మహిళలకు వివరించడం జరిగింది. చిన్నారుల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించడం గర్భిణుల నమోదు మరియు వారికి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం గర్భిణులకు సీమంతాలు మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించి, గర్భధారణ సమయంలో మరియు ఆ తర్వాత తీసుకోవాల్సిన పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎం.సావిత్రి,కే. సుజాత,ఈరమ్మ,ఆయా బేగంబీ, గర్భవతులు, బాలింతలు,కిషోర్ బాలికలు అంగన్వాడి కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

- విద్యార్థులు క్రీడల్లో రాణించాలి
- టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు
- రాపాక జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ
- రూ.15 వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం రాపాక గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను క్రీడల్లో మరింత ప్రోత్సహించేందుకు టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కరరావు తన సొంత నిధులతో సుమారు రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులను అందజేశారు.గత ఏడాది మండల, జిల్లా స్థాయి వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల చైర్మన్ సమక్షంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం రాపాక గ్రామానికి గర్వకారణమని ఈ సందర్భంగా బలగ శంకర్ భాస్కర్ రావు పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకువస్తారని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొంచాడ శేషగిరిరావు, టిడిపి మండల తెలుగు యువత కండాపు శ్రీనివాసరావు, కూటమి కార్యకర్తలు శివ, వెంకటేష్, కన్నం నాయుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ అందగానే - పరిష్కారానికి ఆదేశం

**ప్రజా దర్బార్‌లో సమస్యలపై ఎమ్మెల్యే వేగేశన ప్రత్యక్ష స్పందన**

**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే దిశానిర్దేశం చేసేలా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి-4) కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను వినతుల రూపంలో అందజేశారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు స్థానికంగా నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, రెవెన్యూ, విద్యుత్ తదితర అంశాలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు.ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా తమ వద్దకు వచ్చేలా




ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందిన వినతులను పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సాంకేతిక ప్రపంచంలోకి పాఠశాల విద్యార్థుల అడుగు

**బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో డైస్ కార్యక్రమం**

**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** పాఠశాల దశ నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార నైపుణ్యాలతో పాటు పారిశ్రామిక ఆలోచనా విధానాన్ని పెంపొందించే లక్ష్యంతో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో డైస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలోని ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1, 3 తేదీల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు.అక్టోబర్ 3న యాజిలి, పాదిల్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యతో పాటు ఆధునిక సాంకేతికతలో జరుగుతున్న ప్రయోగాలను ప్రత్యక్షంగా పరిచయం చేశారు. ఐటీ ల్యాబ్, సిఎన్‌సీ, 3డీ ప్రింటింగ్ యంత్రాల ప్రయోగశాల, ఎలక్ట్రిక్ వాహనాల సాంకేతిక కేంద్రాల్లో నిర్వహించిన ప్రాజెక్టుల ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.కేవలం పుస్తకాల్లో చదివే సాంకేతిక అంశాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించడంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. వివిధ ప్రాజెక్టుల పనితీరును పరిశీలించడంతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థి వాలంటీర్లతో ముచ్చ టిస్తూ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సాంకేతికతను ఉపయోగించి సమస్యలకు పరిష్కారాలు కనుగొనే విధానాన్ని విద్యార్థులకు వివరించారు.ఐటీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ప్రభుదాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం, ప్రాజెక్టుల పనితీరును వివరించడం, ప్రదర్శనలను నిర్వహించడంలో బీఈసీ విద్యార్థి వాలంటీర్లు కీలకపాత్ర పోషించారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, విద్యార్థులు రూపొందించిన ఎంపిక చేసిన హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని కళాశాల యాజమాన్యం భావిస్తోంది. పరిశో ధన, నాణ్యతా ప్రమాణాలు, ఇన్నోవేషన్ కౌన్సిల్‌తో పాటు అన్ని అకడమిక్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలను మరింత బలోపేతం చేయనున్నట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.



# ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.

**లింగంపేట్ :** పోల్కంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని తండా ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, హాజరు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సర్పంచ్ దివిటి రమేష్ పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నాణ్యమైన భోజనం, గుడ్డు సక్రమంగా పెట్టాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అశోక్, విట్టల్, వార్డు మెంబర్స్ నరేష్ గౌడ్, సాయిలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తండాలో గ్రామసభ



**లింగంపేట్ :** లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండాలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆ గ్రామ సర్పంచ్ దేగవత్ కల్లి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, రైతుల పొలాలకు అవసరమైన ఫామ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టాలని గ్రామస్థులకు గ్రామపంచాయతీ కార్యదర్శి మమత వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# బాపట్ల మున్సిపాలిటీకి అవార్డుల పంట

**రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ వారియర్. జిల్లాస్థాయిలోనూ పలు పురస్కారాలు**

**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వచ్ఛత, పారిశుద్ధ్య నిర్వహణలో బాపట్ల మున్సిపాలిటీ సత్తా చాటింది. రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ వారియర్ అవార్డుతో పాటు జిల్లాస్థాయిలోనూ పలు పురస్కారాలు దక్కించుకుని ప్రత్యేక గుర్తింపు పొందింది. విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ వర్కర్ సోమి దుర్గాదేవికి రాష్ట్రస్థాయి ఉత్తమ స్వచ్ఛ వారియర్ అవార్డు లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఇదే స్ఫూర్తితో జిల్లాస్థాయిలోనూ బాపట్ల మున్సిపాలిటీకి పలు అవార్డులు దక్కాయి. స్వచ్ఛత, పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్. ప్రకాష్, కె. మహేష్ తదితరులు అవార్డులు అందుకున్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములైన సిబ్బందికి రాష్ట్ర, జిల్లాస్థాయిలో వరుసగా గుర్తింపు లభించడం మున్సిపాలిటీకి గర్వకారణంగా నిలిచింది.పట్టణ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో




క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సేవలకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలిచాయని మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పురస్కారాలు అందుకున్న సిబ్బందిని మున్సిపల్ అధికారులు, సిబ్బంది అభినందించారు. స్వచ్ఛ బాపట్ల,ఆరోగ్య బాపట్ల లక్ష్యంతో మరింత సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కరువు జాబితాలో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి అన్యాయం



**గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాలను కరువుగా ప్రకటించాలి -సిపిఐ డిమాండ్**

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):**కరువు మండలాల జాబితాలో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రంగన్న, భాస్కర్ యాదవ్, జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి, మద్దిలేటి నాయుడు అన్నారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో రైతులు ఉరితాళ్లతో వినూత్న నిరసన చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం, సాగునీటి కొరత, భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాలో 27 మండలాలకు 15 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని, గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాలను విస్మరించడం అన్యాయమన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మూడు మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్షాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష విలువగల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ దేవి



**గుంతకల్లు అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో లక్ష విలువ చేసి భారీ మొత్తం లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ దేవి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి గుంతకల్లు పట్టణము కు ఏపీ 31 డబ్ల్యూ ఎఫ్1126 బొలెరో వెహికల్ నందు ఫుల్ లోడ్ తో ఉన్న ప్లాస్టిక్ సుమారు ఒక లక్ష విలువగల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పట్టుకోవ డం జరిగిందని, గత కొన్ని రోజులుగా ప్రధాన కూడలి నందు ఉన్న షాప్స్ లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడగూడదు అని స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ హెచ్చరి స్తూ వస్తునము అని, పట్టణ ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కోరుతూ, అనంతరం శనివారం పట్టుకున్న ప్లాస్టిక్ ను మున్సిపల్ వెహికల్ ద్వారా తొక్కించి అనంతరం వాటికి తాడిపత్రి నందు గల సిమెంట్ ఫ్యాక్టరీ కు తరలించడమైనది. ఈ కార్యక్రమం నందు శానిటరీ ఇన్స్పెక్టర్ భాష, రవి, మరియు శానిటరీ సెక్రెటరీస్ పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబల్లి ఓబయ్య ఎన్నిక



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** సామాజిక ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 02.10. 2026న కడప యుటిఎఫ్ భవనం నందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిచ్చికె బాబు అధ్యక్షతన ఎంఈఎఫ్ కడప జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు బిక్షాలు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేస్తున్న అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూనే రాజ్యాధికార సాధనలో మాదిగ ఉద్యోగులు కీలక భూమిక పోషించాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండారు శంకర్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఏపీ జెన్కో ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే సాల్మన్ మాట్లాడుతూ మన నాయకుడు ఏ కులంలో లేని గొప్ప నాయకుడని ఆయన నాయకత్వంలో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎంఈఎఫ్ జాతీయ నాయకులు ఈరి జోనస్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎ. హనుమంతరావు , ఎంఈఎఫ్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు సిరంగి దేవానందం, ఓబులాపురం శోభన్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి ఐజయ్య, రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ దేవరపల్లి విక్టర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మన్నేపాకుల రమేష్ తదితరులు హాజరై ప్రసంగించారు.అనంతరము మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబల్లి ఓబయ్యతో పాటు 40 మందిని నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, కమలాపురం, పులివెందుల, రాజంపేట నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు హాజరయ్యారు.

## మత్తుపదార్థాల కట్టడికి హంటర్

**బాపట్ల పోలీస్ శాఖలోకి బెల్జియన్ మాలినోయిస్ జాగిలం**



**బాపట్ల అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మత్తుపదార్థాల అక్రమ రవాణాపై నిఘాను మరింత పటిష్టం చేసి, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. ఇందులో భాగంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖలోకి బెల్జియన్ మాలినోయిస్ జాతికి చెందిన హంటర్ జాగిలం చేరిందన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలతో పాటు నేరస్థుల ఆనవాళ్లను గుర్తించేందుకు హంటర్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఒకటిన్నర సంవత్సరాల వయస్సున్న హంటర్‌కు 2025 అక్టోబర్ నుంచి 2026 సెప్టెంబర్ వరకు మంగళగిరి సీటీసీలోని 6వ బెటాలియన్‌లో నార్కోటిక్, ట్రాకర్ విభాగాల్లో 11 నెలల పాటు శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని బాపట్ల జిల్లాకు కేటాయించింది. పోలీస్ కానిస్టేబుళ్లు కె.నరేష్, యు.ఏడుకొండలు హ్యాండ్లర్లుగా వ్యవహరిస్తున్నారు.శనివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్ హంటర్‌ను ఎస్పీ ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హంటర్‌కు అందించిన శిక్షణ, దాని నైపుణ్యాలపై ఎస్పీ వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ త్రిశూల్ లో భాగంగా మత్తుపదార్థాల నియంత్రణకు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. 2026లో ఇప్పటివరకు 19 కేసుల్లో 287 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 661 ఈగల్ క్లబ్‌ల ద్వారా 5,334 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.రైళ్లు, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు, కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లలో హంటర్ సేవలను విస్తృతంగా వినియోగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. మత్తుపదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ సీహెచ్.చంద్రమౌళి, ఆర్ఐ మౌలుద్దీన్, డాగ్ హ్యాండ్లర్లు, ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మారుతి కార్లపై పండుగ బొనాంజా.. రూ 1.36 లక్షల వరకు డిస్కౌంట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ పండుగ బొనాంజాను ప్రకటించింది. అక్టోబర్ నెలలో నెక్సా షోరూంలో లభించే అన్ని రకాల మాడళ్లపై రూ.1.36 లక్షల వరకు డిస్కౌంట్‌ను అందిస్తున్నది. వీటలో నగదు రూపంలో, ఎక్సేంజ్ బోనస్ కింద, లాయల్టీ కింద కలుపుకుని మొత్తంగా లక్ష రూపాయలకు పైగా రాయితీని ఇస్తున్నది. వీటిలో గ్రాండ్ విటారాపై అత్యధికంగా రూ.1.36 లక్షల వరకు అందిస్తున్న సంస్థ.. డెల్టా పెట్రోల్ వెర్షన్‌పై రూ.1.26 లక్షలు, ఎక్స్‌ఎల్6పై రూ.61 వేలు, జిమ్నీ మాడల్‌పై రూ.35 వేలు, ఈ-విటారాపై రూ.95 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.27,100 చొప్పున రాయితీని ఇస్తున్నది.

# పిఆర్జీటీఏ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




**కామారెడ్డి :** పిఆర్జీటీఏ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో కలిసి జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాల పై విస్తృతంగా చర్చించిన అనంతరం 30 మంది సభ్యులతో పీఆర్జీటీఏ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీని ఏర్పాటైనట్లు నూతన కమిటీకి అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పాపయ్య ,ఉపాధ్యక్షులు బి. హనుమన్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్యదర్శి నర్సయ్య ఎన్నికైనట్లుఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేస్తామని వివిధ గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ, హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. అనంతరంపిఆర్జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, ఇతర సమస్యల పరిష్కారానికి పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్జీటీఏ రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, డాక్టర్ నిర్మలానందం, గంగాధర్, ఉప్పు అశోక్, సంజీవరెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు గంగారెడ్డి,వీరమల్లు భరత్, నర్సాగౌడ్ విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రాధాన్యం

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి






**కామారెడ్డి :** అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే అధికారుల ప్రధాన లక్ష్యమని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికారులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు, జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పౌరులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాను శుద్ధీకరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు పొందే యువతలో అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 78 శాతం పూర్తయినట్లు అధికారులు వివరించారు. పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ప్రభాకర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల దోపిడి అరికట్టాలి

దేశాయి బ్రదర్స్ యాజమాన్యంపై ఫిర్యాదు
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు వినతి పత్రం అందజేత
తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జేఏసీల ఆధ్వర్యంలో





**కామారెడ్డి :** బీడీ కార్మికుల పొట్టగొడుతు పదిరూపాయలు దోపిడీ చేస్తున్న దేశాయి బ్రదర్స్ యజమానియం పై చర్యలు తీసుకోవాలి. నిబంధనల మేరకుచర్యలు తీసుకోవాల్సిన లేబర్ అధికారులు దేశయి యాజమాన్యంతో కుమ్మక్కు..?

**జిల్లా లేబర్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ మరియు రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కు అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ, బీడీవర్కర్స్ యూనియన్ జెఏసి కన్వీనర్ అన్వేష్ రెడీ,వి ప్రభాకర్ లు మాట్లాడుతు..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబ పరిశ్రమగా పేరుంది. ఈ పరిశ్రమలో ప్రధానంగా మహిళా బీడీ కార్మికుల ఎక్కువగా పని చేస్తా ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు కామారెడ్డి, కరీంనగర్,మెదక్, నిర్మల్, అదిలాబాద్, మహబూబ్ నగర్, లలో ప్రధానంగా ఈ పరిశ్రమ ఉంది. లక్షల్లో బీడీల రోలింగ్ చేస్తూ జీవిస్తున్న కార్మికులు ఉండగా, ఇట్టి కార్మికుల పై వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారు. సుమారుగా ఈ పరిశ్రమ 7 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తుంది. ఇలాంటి బీడీ పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నాయి. యజమానియాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి దర్శిస్తూ నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. హార్దికంగా అనేక రకాలుగా కార్మికుల ముక్కు పిండి మరియు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారు. ముఖ్యంగా దేశాయి బ్రదర్స్ యజమాన్యం కార్మికుల తో వెట్టి చాకిరి చేపిస్తూనే జలగల్లాగా వారి నుండి వెయ్యి బీడీలకు 10/- చొప్పున అదనంగా తీసుకుంటూ శ్రమతోపిడిని చేస్తున్నారు. అలాగే తినుబండరాలు అనేకంగా బీడీ కార్మికులు వంటగదు లలో వారిని శ్రమ దోపిడికి గురి చేస్తున్నారు. ఇట్లా వేల కోట్ల వ్యాపారాన్ని మహిళా బీడీ కార్మికుల నుండి చేస్తూ విరదినం కార్మికులను వేధిస్తున్నారు. ఇప్పటికే పని దినాలు తగ్గి సరిగా పరిశ్రమ నడవక అన్నము రామచంద్ర అంటున్న బీడీ కార్మికులకు ఇది మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా ఉంది. దేశాయి యజమానియం దోపిడీ చేస్తున్న విషయాన్ని పలుదపాలుగా ఆందోళనలు నిరసనలు తెలియజేసిన యజమాని నిర్లక్ష్యంగా వాయిస్తున్న మొండి వైఖరితో ఉంది. తప్ప నివారణ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

**యాజమాన్యంకె లేబర్ అధికారుల వత్తాసూ..?**

కార్మికుల పక్షాన వారి సంక్షేమం కోసం పనిచేసిన జిల్లా కార్మిక శాఖ అధికారులు (లేబర్ అధికారులు )వారి పక్షాన మాట్లాడుతున్నారు. ఎన్నిసార్లు దేశాఈ యజమానియా పై చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి సమావేశంను ఏదో మొక్కుబడి గా నిర్వహించి చేతులు దులుపుకున్నారు. దేశాయి బ్రదర్స్ యాజమాన్యం లేబర్ అధికారులకు దేశయి బ్రదర్స్ యాజమాన్యం తో మీలాకత్ అయినా లేబర్ అధికారులపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలనీ వారు విజ్ఞప్తి చేశారు.

**బీడీకార్మికులకు సంగిభవం..!**

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తహెర్ బిన్ హందాన్ మాట్లాడుతు తాను బీడీ కార్మికులకు మద్దత్తుగా ఉంటానని దేసాయి బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్నా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంకు పూర్తి మద్దత్తును ప్రకటించారు. కార్యక్రమం లో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం ముత్తేన్న, ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్, ఉపాధ్యక్షులు వి. సత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నకు ఎంబీబీఎస్ సీటు, తమ్ముడికి కేంద్రంలో ఉద్యోగం

సన్మానించిన సర్పంచ్ అభినందించిన గ్రామస్తులు



**ఎల్లారెడ్డి, :** ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండాకు చెందిన సభావత్ రమేష్ పెద్ద కుమారుడికి ఎంబీబీఎస్ సీటు రావడం, చిన్న కుమారుడికి సెంట్రల్ అగ్రికల్చర్ శాఖలో ఉద్యోగం సాధించారు. దింతో శనివారం స్థానిక సర్పంచ్ రతన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇద్దరు యువకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రతన్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థి అయిన సభావత్ విష్ణు నిజామాబాద్ జిల్లా మేఘన డెంటల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని అన్నారు. మరెన్నో ఉన్నత చదువులు చదివి వైద్యుడిగా రాణించి సమాజానికి సేవలందించాలని, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సెంట్రల్ అగ్రికల్చర్ శాఖలో ఉద్యోగం సాధించిన సభావత్ వసంత్ చదువు పట్ల చూపిన శ్రద్ధ, అంకితభావం, కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణమని కొనియాడారు. విద్యారంగంలో, ఉద్యోగ రంగంలో రాణించిన వీరిని గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జీపీవో, ఉప సర్పంచ్ శ్రీరాములు, వార్డు మెంబర్లు నరేష్, రవి, తండా వాసులు కిషన్, దేవీసింగ్, మహిపాల్, రమేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు నిజమైన అండ టీడీపీ

-- ఎమ్మెల్యే డాక్టర్ బి. విజయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):** బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని ఎమ్మెల్యే డాక్టర్ బి. విజయ నాగేశ్వర రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై వైసీపీ, సాక్షి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీ సమాజం నమ్మదన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం జీవో 105 జారీ చేసిందని తెలిపారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. టీడీపీ ప్రభుత్వాలు బీసీ సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం పలు చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య, మండల అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కనకవీడు పాఠశాల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై ఎమ్మెల్యే బీవీ కి కృతజ్ఞతలు



**నందవరం, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో కనకవీడు గ్రామంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా గ్రామ నాయకులు, రఘుమూర్తి స్వామి, కార్యకర్తలు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందించి, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకవీడు గ్రామ నాయకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అద్వానంగా రావూరుపాడు రోడ్డు ఒకే సర్వీస్ కు పరిమితమైన బస్సు

అవస్థలు పడుతున్న రైతులు ,విద్యార్థులు



**తాళ్లపూడి, అక్టోబర్ 3, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం రావూరుపాడు నుండి కుమారదేవం ఏటిగట్టును కలిపే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై అధ్వాన్నంగా మారింది. ద్విచక్ర వాహనాలు తప్పుకోవడానికి కూడా వీలులేకుండా రోడ్డు బురదమయంగా, గుంతలతో నిండిపోయి ప్రయాణానికి పనికిరాకుండా పోయిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే రోడ్డుపై రోజూ వందలాది మంది రైతులు పొలాలకు వెళ్లాల్సి ఉంటుంది. రోడ్డు దుస్థితి కారణంగా ట్రాక్టర్లు, ఆటోలు సైతం వెళ్లలేకపోతున్నాయి. దీంతో రైతులు తాము పండించిన పంటను చుట్టూ తిరిగి మలకపల్లి మీదుగా తీసుకువెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల దూరం, రవాణా ఖర్చు రెట్టింపు అవుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు ఈ గ్రామానికి ప్రభుత్వం బడి బస్సు పేరుతో ఏర్పాటు చేసిన బస్సు సర్వీసును గతంలో రోజుకు నాలుగు సార్లు సర్వీసులు నడిపేవారని ఇప్పుడు కేవలం ఒకే ఒక్క సర్వీసుకు కుదించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఒక్క బస్సు కూడా ప్రయాణికులతో కిక్కిరిసిపోయి రావడంతో రావూరుపాడు గ్రామ విద్యార్థులు, ప్రజలు ఎక్కలేక రోడ్డున పడుతున్నామని దీంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు వెళ్లలేకపోతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని బస్సు సర్వీసులను తిరిగి రోజుకు నాలుగు సర్వీసులను పునరుద్ధరించాలని గ్రామస్తులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు

## ఆర్‌కామ్‌పై సీబీఐ చార్జిషీట్



**న్యూఢిల్లీ :** అనిల్ అంబానీకి చెంది న రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్(ఆర్‌కామ్ పై) సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రూ.3,750 కోట్లు మోసం చేసిన కేసులో ఆర్‌కామ్‌తోపాటు ఎల్ఐసీ మాజీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారిపై చార్జిషీట్ దాఖలు చేసినట్టు సీబీఐ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. 2012 లో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ జారీచేసిన రూ.1,500 కోట్ల విలువైన ఎన్‌సీడీలను ఎల్ఐసీ కొనుగోలు చేసిందని సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఎన్‌సీడీల కొనుగోలులో అక్రమాలు జరిగాయని గుర్తించిన సీబీఐ..దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ నలుగురు నిందితులపై ఐపీసీ కింద నేరపూరిత కుట్ర, మోసం, నమ్మకద్రోహం వంటి నేరాలతోపాటు, అవినీతి నిరోధక చట్టం-1988 పరిధిలోకి వచ్చే నేరాలకు సంబంధించి కూడా చార్జిషీట్ దాఖలు చేశారని సీబీఐ వర్గాలు వెల్లడించాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,